సాక్షి 24|7
కామారెడ్డి
ఆదివారం 7-1-2018

ఉచిత పంటల బీమా

రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించింది. ఆర్మూర్ మండలం ఆలూరులో జరిగిన రైతు సదస్సులో పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉచిత పంటల బీమా సహా అనేక హామీలు ప్రకటించారు.

- వివరాలు 11లో▸





ఖేల్ ఖతమ్!

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు..

కేటగిరీ	స్కూళ్ల సంఖ్య	విద్యార్థులు
ప్రాథమిక	683	48,246
ప్రాథమికోన్నత	131	27,482
ఉన్నత	218	22,400

వ్యాయామ ఉపాధ్యాయుల సంఖ్య

కేటగిరీ	పోస్టులు	ఖాళీలు
పీడీ	20	7
పీఈటీ	218	155

(మరో నాలుగు పీడీ పోస్టులు మంజూరు కావాల్సి ఉంది)

- ప్రభుత్వ బడుల్లో కానరాని ఆటలు
- మండల స్థాయి క్రీడలు బంద్
- పీఈటీల కొరత
- 218 పోస్టులకు ఉన్నది 63 మందే
- పాఠశాలలకు మైదానాలూ కరువే
- వెలుగులోకి రాని క్రీడాకారుల ప్రతిభ

లింగంపేట(ఎల్లారెడ్డి):

పాఠశాలల్లో క్రీడలు కనుమరుగయ్యాయి..! ఆటల మాటే మరిచి పోయారు పాలకులు!! 'ఖేల్ ఖతం.. దుకాణం బంద్' అన్నట్లుగా క్రీడలపై సర్కారు అంతులేని నిర్లక్ష్యం వహిస్తోంది. జిల్లాలో 22 మండలాలకు గాను ఈసారి కేవలం నాలుగు మండలాల్లోనే మండల స్థాయి క్రీడలు నిర్వహించారంటేనే క్రీడలపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. మైదానాలు లేక, పీఈటీల కొరతతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆటలపై ఆసక్తి ఉన్నా మౌలిక వసతుల లేమితో క్రీడాకారుల ప్రతిభ వెలుగులోకి రావడం లేదు.

చదువే కాదు.. ఆటల్లోనూ రాణించాలి, క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని ఉపాన్యసాలు దంచే ప్రజాప్రతినిధులు, అధికారులు..

- మిగతా 2లో.. ▸

ఇసుకాసురులు



- మంజీరను కొల్లగొడుతున్నారు
- అభివృద్ధి పనుల పేరుతో అనుమతులు
- అడ్డగోలుగా ఇసుక తరలింపు
- అడ్డూ అదుపు లేని అక్రమ దందా

సాక్షి, కామారెడ్డి:

ఇసుకాసురులు కొత్త ఎత్తుగడలతో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. ముఖ్యంగా మంజీర నదిలో ఉన్న ఇసుక మేటలతో అడ్డగోలుగా దండుకుంటున్నారు. అభివృద్ధి పనుల కోసమని అనుమతి తీసుకొని ఇసుకను సరిహద్దులు దాటిస్తున్నారు. ఇక, స్థానికంగా ఉండే అధికారులు అక్రమ రవాణా విషయంలోనూ 'మామూలు'గానే

- మిగతా 2లో.. ▸

ఖేల్ ఖతమ్!

ప్రభుత్వ బడుల్లో క్రీడల నిర్వహణకు అవసరమైన వసతులు కల్పించడానికి మాత్రం ముఖం చాటేస్తున్నారు. ఫలితంగా ఎంతో మంది ప్రతిభావంతులు వెలుగులోకి రావడం లేదు. పాఠశాలల్లో క్రీడా మైదానాలు లేకపోవడం, వ్యాయామ ఉపాధ్యాయులు లేకపోవడం, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమయ్యారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు కలిపి వెయ్యికి పైగా ప్రభుత్వ బడులు ఉండగా, ఇందులో సగానికి పైగా స్కూళ్లలో మైదానాలు లేవు. ఇక వసతులు, క్రీడా పరికరాల గురించి చెప్పాల్సిన పనే లేదు. దీంతో విద్యార్థులు తరగతి గదులకే పరిమితమవుతున్నారు.

సగానికి పైగా పోస్టులు ఖాళీ

జిల్లాలోని 22 మండలాల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత ఉంది. వాస్తవానికి నిబంధనల ప్రకారం గెజిటెడ్ హెచ్ఎం ఉన్న చోట వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి. ఇన్చార్జీలుగా ఉన్న స్కూళ్లకు సైతం పీఈటీలు అవసరమే. 218 ఉన్నత పాఠశాలకు గాను ప్రస్తుతం 63 మంది మాత్రమే పీఈటీలు ఉన్నారు. 155 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో ఆటు మైనారిటీ, కేజీబీవీ, మోడల్ స్కూళ్లలోనూ పీఈటీల కొరత ఉంది. ఇక, జిల్లాలో 20 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు ఉండగా, 17 మంది పని చేస్తున్నారు. 3 మూడు పోస్టులు ఖాళీ ఉన్నాయి. దీనికి తోడు కొత్తగా ఏర్పాటైన నాలుగు మండలాలకు మరో 4 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు మంజూరు కావాల్సి ఉంది.

మండల స్థాయి క్రీడలేవి?

వాస్తవానికి చదువుతో పాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ క్రీడల నిర్వహణ కోసం ప్రభుత్వం చిల్లిగవ్వ కూడా విదల్చడం లేదు. పాఠశాలల క్రీడల కోసం ప్రత్యేక నిధులు లేకపోవడంతో ఆటలు మరుగున పడుతున్నాయి. ఏటా విద్యార్థుల నుంచి రూ.20 చొప్పున గేమ్స్ ఫీజు వసూలు చేస్తున్నారు. ఇందులోంచి పాఠశాలలు రూ.14 ఖర్చు చేసుకుంటుండగా, జిల్లాకు రూ.6 చెల్లిస్తున్నారు. మండల స్థాయి క్రీడలు నిర్వహించాలంటే విరాళాలే దిక్కు. అయితే, దాతల కోసం తిరగలేక అధికారులు మండల స్థాయి క్రీడలను నిర్వహించడానికి ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా 22 మండలాలకు గాను ఈ సంవత్సరం మండల స్థాయి క్రీడలు ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్, బిచ్కుంద మండలాల్లోనే నిర్వహించారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సర్కారు ఇలాగే వ్యవహరిస్తే రానురాను పాఠశాలల్లో క్రీడలు మరుగయ్యే ప్రమాదముందని క్రీడాభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెలుగులోకి రాని క్రీడాకారులు..

జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో విశేషంగా రాణిస్తున్నారు. వారికి సరైన ప్రోత్సాహం లేక వెలుగులోకి రావడం లేదు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్‌బాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడలపై విద్యార్థులకు ఆసక్తి ఉన్నా మైదానాలు లేక, శిక్షణ ఇచ్చే వారు లేక వారు క్రీడలకు దూరమవుతున్నారు. పాఠశాలల క్రీడల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని క్రీడాకారులు కోరుతున్నారు. ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించి క్రీడలకు జీవం పోయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి ప్రతిపాదించాం..

జిల్లాలోని అన్ని కేటగిరీలలో కలిపి 381 పీఈటీ పోస్టుల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదించాం. వచ్చే విద్యా సంవత్సరం వరకు పీఈటీల కొరత తీరవచ్చు. 100 మంది విద్యార్థులున్న స్కూళ్లలో పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాం. మైదానాల కొరత ఉన్న మాట వాస్తవమే. వచ్చే సంవత్సరం నుంచి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం.

– మాధన్‌మోహన్, డీఈవో

ఆడాలని ఉన్నా.. మైదానం లేదు



స్కూల్‌లో చదువుకోవడానికి సరైన గదులు లేవు. ఆటల సంగతి కూడా అంతే. బడి గ్రామం మధ్యలో ఉంది. ఇక్కడ ఎలాంటి ఆటస్థలం లేదు. ఆడుకోవాలంటే కిలోమీటరు దూరం వెళ్లి ప్రైవేటు స్థలంలో ఆడుకోవాలి. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆట స్థలం కేటాయించాలి.

– సుమలత, 10వ తరగతి, లింగంపేట

వ్యాయామ ఉపాధ్యాయుడు లేరు



ఆటలంటే నాకెంతో ఇష్టం. మా పాఠశాలలో పీఈటీ సార్ లేరు. క్రీడల పరికరాలు లేక, శిక్షణ ఇచ్చేవారు లేక ఆడలేక పోతున్నాం. ఈసారి గ్రామ, మండల స్థాయి క్రీడలునిర్వహించలేదు. మాలో చాలా మందికి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ అంటే ఎంతో ఆసక్తి ఉంది. శిక్షణ ఇస్తే మా ప్రతిభ చూపిస్తాం.

– మహేందర్, 9వ తరగతి, నల్లమడుగు

మైదానం లేదు, పీఈటీ లేడు



మా పాఠశాలకు మైదానం లేదు.. పీఈటీ సార్ లేడు. ఆడుకోవాలని ఉన్నా ప్రోత్సాహం లేదు. ఉపాధ్యాయులే అప్పుడప్పుడు ఆటలు ఆడిస్తున్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్నా సరైన వసతులు, ప్రోత్సాహం లేక ఆడలేక పోతున్నాం. ఈసారి కనీసం మండల స్థాయి క్రీడలైనా నిర్వహించడంలేదు. ఇప్పటి నుంచైనా క్రీడలపై ప్రాధాన్యమివ్వాలి.

– గణేశ్, 10వ తరగతి, బాణాపూర్

రాష్ట్ర సాధనలో టీఎన్జీవోస్ పాత్ర కీలకం



నిజామాబాద్‌నాగారం(నిజామాబాద్‌అర్బన్): ప్రత్యేక రాష్ట్ర సాధనలో టీఎన్జీవోస్ పాత్ర కీలకమని ఎంపీ కవిత పేర్కొన్నారు. టీఆర్ఎస్, టీఎన్జీవోస్‌ది విడదీయరాని బంధమన్నారు. నిజామాబాద్ రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన టీఎన్జీవోస్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె ప్రసంగించారు. 70 ఏళ్ల చరిత్ర ఉన్న టీఎన్జీవోస్ క్రమశిక్షణకు మారుపేరన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 నుంచి ఉద్యమం కొనసాగుతున్నా, టీఎన్జీవోస్ 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌తో పోరాడి 610 జీవో సాధించిందన్నారు. అతి త్వరలో జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటువుతుందన్నారు. టీఎన్జీవోస్ నూతన భవనం, కళ్యాణమండపం, మీటింగ్ హాలు నిర్మాణానికి రూ. కోటి మంజూరు చేయిస్తానన్నారు. రాష్ట్ర బేవరేజేస్ చైర్మన్ దేవీప్రసాద్, కలెక్టర్ ఎం.రామ్మోహన్ రావు, జెడ్పీ చైర్మన్ దఫేధర్‌రాజు, ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్తా, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, మేయర్ ఆకుల సూజాత, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, కార్యదర్శి మామిండ్ల రాజేందర్, కోశాధికారి రేచల్, జిల్లా అధ్యక్షుడు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కామారెడ్డి క్రైం: తహసీల్దార్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్లను కలెక్టర్ సత్యనారాయణ శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అమీన్‌సింగ్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. గోపి, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి రవీందర్, ఈసీ మెంబర్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో పంటల పరిశీలన

భిక్కనూరు: మెద క్ జిల్లా రామాయంపేట మండలం చల్మెడ, కోనాపూర్‌లో సేంద్రియ ఎరువులతో సాగుచేస్తున్న పంటలను పరిశీలించేందుకు భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామ రైతులు శనివారం వెళ్లారు. సేంద్రియ పద్ధతుల్లో కూరగాయలను సాగుచేస్తూ అధిక దిగుబడులను పొందుతున్న విషయాన్ని అక్కడి రైతులు వివరించారు. భిక్కనూరు వ్యవసాయాధికారి శశిధర్‌రెడ్డి, ఏఈవోలు రజిత, అఖిలేష్, రవి ఉన్నారు.

ఇసుకాసురులు

▶మొదటిపేజీ తరువాయి

వ్యవహరిస్తున్నారు. జిల్లాలోని బాన్సువాడ రెవెన్యూ డివిజన్ పరిధిలో మంజీర నది ప్రవహిస్తుంది. బీర్కూర్, బిచ్కుంద మండలాల్లో ఇసుక రీచ్‌లు ఉన్నాయి. ఆయా మండలాల్లోని హస్గుల్, కిష్టాపూర్ గ్రామాల్లోని ఇసుక రీచ్‌ల నుంచి ప్రభుత్వ పనులకు ఇసుక తరలించడానికి అనుమతి ఉంది. అయితే ఇసుకాసురులు దీన్ని అవకాశంగా తీసుకుని పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారు.

వే బిల్లులను దిద్దేసి..

బిచ్కుంద మండలంలోని హస్గుల్ రీచ్ నుంచి ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇసుకను తమకు అనుకూలమైన ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. ఆ తర్వాత రాత్రుల్లో టిప్పర్లు, లారీల్లో లోడ్ చేసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రభుత్వ పనుల పేరుతో వే బిల్లులు పొంది వాటిని అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా ఇసుకను తరలిస్తున్నారు. హస్గుల్ రీచ్‌లో వేబిల్లులపై దిద్దుబాట్లతో ఒకే వేబిల్లును నాలుగైదు ట్రిప్పులకు వాడుతున్నారు. స్థానికంగా ఉన్న అధికారులు, సిబ్బందిని మేనేజ్ చేసుకుని తమ దందాను నిరాటంకంగా సాగిస్తున్నారు. ఉదయం తీసుకున్న వేబిల్లు పై డ్రైవర్ పేరు, ట్రాక్టర్ నెంబరు, తరలిస్తున్న సమయం ఉంటుంది. అయితే, మొదటి ట్రిప్పు తీసుకెళ్లిన తర్వాత రెండవ ట్రిప్పుకు వేబిల్లు చెల్లదు. వేబిల్లు జారీ చేస్తున్న రెవెన్యూ అధికారులు రెండవ ట్రిప్పు కోసం ట్రాక్టర్ల నుంచి డబ్బులు దండుకుని వాడిన వేబిల్లు పైన (గంటలు) సమయంపై పెన్నుతో దిద్దుతున్నారు. బిల్లుపై దిద్దిన తర్వాత అధికారి ట్రాక్టర్ లోపలికి పంపించుమని ఆదేశాలు ఇస్తేనే కాందార్లు ఇసుక రీచ్ వద్దకు వాహనాలను పంపిస్తారు. ఇలా ఒకే వేబిల్లుపై మూడు, నాలుగు ట్రిప్పులు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జుక్కల్, పిట్లం, బిచ్కుంద, మద్నూర్ మండలాల్లో అభివృద్ధి పనుల పేరిట తీసుకెళ్లి డంపులు చేసి, రాత్రి వేళ ఔరాద్, బీదర్, హనెగాం, జహీరాబాద్ ప్రాంతాలకు భారీగా దండుకుంటున్నారు. కొందరు ట్రాక్టర్ల యజమానులు కూడా పెద్ద ఎత్తున ఇసుక డంపు చేసి అమ్ముకుంటున్నారు.

కిష్టాపూర్‌లో ఇష్టారాజ్యం..

కిష్టాపూర్ ఇసుక రీచ్ నుంచి డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం, మిషన్ భగీరథ తదితర పనుల పేరుతో పెద్ద ఎత్తున ఇసుకను తరలించుకు పోతున్నారు. జేసీబీల సాయంతో ఇసుకను టిప్పర్లలో నింపుకొని తీసుకెళుతున్నారు. వాస్తవానికి టిప్పర్లలో ఇసుక తరలించడం నిబంధనలకు విరుద్ధం. అయినప్పటికీ రాజకీయ నేతల అండదండలతో టిప్పర్ల ద్వారా పెద్ద ఎత్తున ఇసుక రవాణా సాగుతోంది. బాన్సువాడ ప్రాంతంలో అభివృద్ధి పనుల పేరుతో తీసుకెళ్తున్న ఇసుక జిల్లా సరిహద్దులు దాటుతోంది.

గ్రామస్తులు మొత్తుకున్నా..

ఇసుక తరలింపుపై కిష్టాపూర్ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఇసుక తరలింపుపైనే ప్రధాన చర్చ జరిగింది. భూగర్భ జల మట్టం పడిపోతుందని, వెంటనే ఇసుక తరలింపును నిలిపి వేయాలని గ్రామస్తులు తీర్మానం చేశారు. అయినా అధికారులు వారి మాటను ఖాతరు చేయడం లేదు. జిల్లా అధికారులు దృష్టి సారించి ఇసుక రవాణాను నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నారు.

భూ ప్రక్షాళనలో బిజీగా..

ప్రభుత్వ పనుల కోసం ఇసుకకు అనుమతులు ఇస్తున్నాం. అయితే, అనుమతి పొందిన వాహనాలు ఎక్కడికి ఇసుకను చేర్చాలో అక్కడికి చేరుస్తున్నాయా.. లేదా ? అన్నది పరిశీలించాలి. అయితే, భూ రికార్డుల ప్రక్షాళనలో బిజీగా ఉండడం వల్ల దృష్టి పెట్టలేకపోతున్నాం. ఏ పని కోసమైతే ఇసుకను తరలించడానికి అనుమతి పొందారో అక్కడే ఇసుకను దింపాలి. ఇతర ప్రాంతాలకు తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

– రాజేశ్వర్, ఆర్డీవో, బాన్సువాడ

ఇస్తారా.. ముంచేస్తారా?!

- కాళ్లు మొక్కుతున్నా కనికరిస్తలేరు
- కంపెనీ ఇచ్చినపుడే తీసుకోవాలట
- లబోదిబోమంటున్న ఖాతాదారులు
- బాధితులు 500మందికి పైమాటే
- వెలుగు చూస్తున్న వెల్ఫేర్ మోసాలు

'సారు నీ కాళ్లు మొక్కుతా.. పైసాపైసా పోగుచేసుకుని మీ మీద నమ్మకంతో జమచేసిన. రెండేళ్లయింది ఇస్తామని.. ఇంకా ఇస్తలేరు. చెప్పులరిగేలా తిరుగుతున్నా పట్టించుకుంటలేరు. మా బాధను అర్థం చేసుకోండి.. మా డబ్బులు మాకు ఇయ్యండ్రి'.. అంటూ జిల్లా కేంద్రంలోని వెల్ఫేర్ బిల్డింగ్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో నిత్యం బాధితుల మొరలు వినిపిస్తున్నాయి.



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వెల్ఫేర్ కంపెనీ కార్యాలయం

కామారెడ్డి టౌన్/కామారెడ్డి క్రైం: వందలాది మంది బాధితులు తాము జమ చేసుకున్న డబ్బుల కోసం కంపెనీ కార్యాలయానికి బారులు తీరుతున్నారు. ఖాతాదారులకు డబ్బులు చెల్లించాల్సిన సమయం ఏడాది దాటినా, ఖాతాదారులు కాళ్లవేళ్లా పడినా డబ్బులు ఇవ్వడం లేరు. కంపెనీ పేరుతో మరో చోట పెట్టుబడులు పెట్టామని, డబ్బులు వచ్చాకే ఇస్తామని తేల్చి చెబుతున్నారు. దీంతో తమ డబ్బులు ఇస్తారా.. ముంచేస్తారా.. అన్న సందేహంలో ఖాతాదారులు అందోళనకు గురవుతున్నారు.

బారులు తీరుతున్న బాధితులు

చిట్టీల పేరుతో వందలాది మంది ఖాతాదారుల నుంచి ఐదేళ్లలో రూ.కోట్ల డబ్బులు కట్టించుకున్న వెల్ఫేర్ కంపెనీ చెల్లింపుల్లో పాల్పడుతున్న మోసాలు ఇటీవలే వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధితులు తమ డబ్బుల కోసం బారులు తీరడం పెరిగింది. సిబ్బంది మాత్రం తమ దగ్గర డబ్బులు లేవంటున్నారు. 'అవసరమైతే తాళం వేసి బయట పంచాయితీ పెట్టుకుందాం.. అప్పుడు మీ డబ్బులు పూర్తిగా రావు మీ ఇష్టం'.. అనే రీతిలో సమాధానాలిస్తున్నారు. మేం ఇచ్చినప్పుడే తీసుకుంటేనే డబ్బులు వస్తాయి. లేకుంటే ఏం చేసుకుంటారో చేసుకోండని సమాధానం ఇస్తున్నారని ఖాతాధారులు వాపోతున్నారు. రాసిచ్చిన తేదీల్లోనే రావాలని దబాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మకం పేరిట నట్టేట ముంచుతున్నారని ఆగ్రహిస్తున్నారు.

పేదలనే టార్గెట్ చేశారు

కూలీలు, బీడీ కార్మికులు, చిరుద్యోగులనే కంపెనీ టార్గెట్‌గా చేసుకుంది. భారీ మొత్తంలో కమీషన్లు ఇచ్చి 50కిపైగా ఏజెంట్లను నియమించుకుంది. ఒక్కో ఏజెంట్ ద్వారా 40కి పైగానే కస్టమర్లను రాబట్టారు. మా కంపెనీలో ప్రతి నెల చొప్పున మూడేళ్లు డబ్బులు పోగుచేసి మరో రెండేళ్లు ఆగితే కస్టమర్లకు రెండింతలు ఇస్తామని ఆశ చూపించారు. ఒక్కో కస్టమర్ నుంచి నెలకు కనీసం రూ.300 నుంచి గరిష్టంగా రూ.10 వేల వరకు కట్టించుకున్నారు. ఇలా రూ.2.50 కోట్లకు పైగానే వసూలు చేసినట్లు సమాచారం. ఈ డబ్బుతో కామారెడ్డితో పాటు ఇతర ప్రాంతాల్లో వెంచర్లు, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టారు. సుమారు 500 మందికిపైగా ఖాతాదారులు కంపెనీకి బాధితులుగా ఉన్నట్లు తెలిసింది. దీంట్లో ఎక్కువగా నిరుపేదలే ఉన్నారు. కంపెనీ కార్యాలయానికి బాధితులు వస్తుండడంతో వెల్ఫేర్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విషయమై కామారెడ్డి బ్రాంచ్ ఏరియా మేనేజర్ లక్ష్మీనారాయణను 'సాక్షి' వివరణ కోరగా.. ఇక్కడి ఇబ్బందులను, ఖాతాదారుల కష్టాలను కంపెనీ ఎండీకి తెలిపామని, పైనుంచి డబ్బులు వస్తేనే చెల్లిస్తామని, మా చేతుల్లో ఏమి లేదని సమాధానమిచ్చారు.



కంపెనీ కార్యాలయంలో సిబ్బందితో వాగ్వాదం చేస్తున్న ఖాతాదారులు

చెప్పులరిగేలా తిరుగుతున్నా..



మా ఊరి ఏజెంట్ నమ్మించి మూడేళ్లు డబ్బులు కట్టించుకున్నాడు. ఐదేళ్ల తర్వాత ఇస్తామని చెప్పి ఇప్పటికీ ఇయ్యాలే. ఆర్నెళ్లుగా చెప్పులరిగేలా తిరుగుతున్నా. కాళ్లు మొక్కుతా అన్నా కనికరిస్తలేరు. మాలాంటి పేదోళ్లను మోసం చేస్తున్నారు. మా డబ్బులు మాకు వెంటనే ఇయ్యాలే.

– బాలవ్వ, రామారెడ్డి మండలం

నిలువునా ముంచాడు..

- రైతులకు రూ.55 లక్షల టోకరా
- ధాన్యం డబ్బులను మింగేసిన వ్యాపారి
- ప్రస్తుతం పరారీలో..
- ఐపీలు పంపడంతో బెంబేలెత్తిన రైతులు

నవీపేట(బోధన్): ధాన్యం డబ్బుల కోసం ఆశగా ఎదురు చూసిన రైతులను ఓ వ్యాపారి మోసం చేశాడు. రేపు మాపు అంటూ కాలం వెళ్లదీసి నట్టేట ముంచాడు. నవీపేట, రెంజల్, మాక్లూర్ మండలాలలోని వివిధ గ్రామాల రైతులు గత ఖరీఫ్‌లో కష్టపడి పండించిన ధాన్యాన్ని రెంజల్‌కు చెందిన వడ్ల వ్యాపారికి విక్రయించారు. రూ.1800ల చొప్పున క్వింటాలుకు చెల్లిస్తానని చెప్పడంతో రైతులు నమ్మారు. నవీపేట మండలంలోని జన్నెపల్లి, మాక్లూర్, బినోల, సిరన్‌పల్లి, నారాయణ్‌పూర్ గ్రామాలతో పాటు మాక్లూర్, రెంజల్ మండలాలలోని వివిధ గ్రామాల రైతులు ధాన్యాన్ని విక్రయించారు. 15 రోజుల్లో ఖాతాల్లో డబ్బులు వేస్తానని చెప్పడంతో నమ్మిన రైతులు నెల రోజులైనా డబ్బులు వేయకపోవడంతో అనుమానం వచ్చిన బాధిత రైతులు వ్యాపారి ఇంటికి వెళ్లి పలుమార్లు నిలదీశారు. వాయిదాలు వేయడంతో నమ్మిన బాధిత రైతులు రెండు రోజుల కింద మళ్లీ ఇంటికి వెళ్లారు. మూటా ముల్లె సర్దుకుని ఉడాయించాడని తెలిసింది. దీంతో బోరున విలపించిన బాధిత రైతులు మాక్లూర్, నవీపేట పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లర్లకు విక్రయించడంతో నేరుగా వెళ్లి వాకబు చేసిన రైతులకు మరో షాక్ తగిలింది. ధాన్యం విక్రయించిన రెండు రోజుల్లోనే క్వింటాళుకు రూ.1750ల చొప్పున మొత్తం డబ్బులను నగదు రూపంలో తీసుకున్నాడని తెలియడంతో అవాక్కయిన రైతులు ఆందోళనకు గురయ్యారు. దాని నుంచి తేరుకోక ముందే శనివారం ఉదయం బాధిత రైతులకు కోర్టు నుంచి నేరుగా ఐపీ నోటీసులు అందాయి. బోరున విలపించిన రైతులు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. మండలంలోని గాంధీ నగర్‌కు చెందిన కృష్ణారెడ్డి అనే రైతుకు రూ.10.,66 లక్షలు, జన్నెపల్లికి చెందిన కోటేశ్వర్‌రావ్‌కు రూ.1.31లక్షలు, పాండురంగారావ్‌కు రూ.60 వేలు, అనంతరావ్‌కు రూ.90వేలు, వెంకటేశ్వర్‌రావ్‌కు రూ.40 వేలు, సిరన్‌పల్లికి చెందిన నర్సింగ్‌రావ్‌కు రూ.1.03లక్షలతోపాటు మాక్లూర్, రెంజల్ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు రైతులకు దాదాపు రూ.55 లక్షలు టోకరా వేశాడు.



కోర్టు నోటీసులను చూపుతున్న బాధిత రైతులు

న్యాయం చేయాలి..

ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మోసగాడి చేతిలో పెట్టి తీవ్రంగా నష్టపోయామని బాధిత రైతులు శనివారం మండలంలోని గాంధీనగర్‌లో విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది డబ్బులు చెల్లించడంతో ఈసారి నమ్మామని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన దిగుబడి లేక అప్పుల పాలైన తమను నిలువునా ముంచాడని విలపించారు. కోర్టులు ఇలాంటి వారికి సహకరించవద్దని వేడుకున్నారు. ఇలాంటి మోసగాళ్లతోనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన చెందారు.

DEATH

విద్యుదాఘాతంతో రైతు మృతి



బీబీపేట: మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన రైతు చెప్యాల శ్రీనివాస్(30) శనివారం విద్యుదాఘాతానికి గురై మృతి చెందినట్లు దోమకొండ ఎస్‌ఐ నరేందర్ తెలిపారు. గ్రామానికి చెందిన చెప్యాల శంకర్– భారతవ్వల రెండో కుమారుడు చెప్యాల శ్రీనివాస్ తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లగా అక్కడ బోరు మోటారు వైరు తెగి కింద పడి ఉంది. దానిని సరి చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడేమృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు, తల్లిదండ్రులు ఉన్నారన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా అస్పత్రికి తరలించారు.

వీఆర్‌ఏ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

పిట్లం: ఇసుక ట్రాక్టర్‌తో ఢీకొట్టించడంతోనే వీఆర్‌ఏ సాయిలు మృతి చెందాడని ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు బాల నర్సయ్య కోరారు. శనివారం కారేగాం గ్రామంలోని వీఆర్‌ఏ సాయిలు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డు వస్తున్నాడనే వీఆర్‌ఏను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్యచేశారన్నారు. సాయిలు హత్యకు అధికార పార్టీ నాయకులు, అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇసుక మాఫియా రాజ్యమేలుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. జూన్ నుంచి సాయిలు వీఆర్‌ఏగా పని చేస్తున్నారన్నారు. మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఐదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ప్రధాన కార్యదర్శి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రవీదర్, సిద్ధిరాములు, ఏల్లా ఉన్నారు.

ఇటుక ట్రాక్టర్‌తోనే సాయిలు మృతి

- ఆధారాలు సేకరించాం
- అన్ని కోణాల్లోనూ విచారించాం: ఎస్పీ శ్వేత

కామారెడ్డి క్రైం: ఇప్పటి వరకు సేకరించిన పత్రాలు, సాంకేతిక ఆధారాలు, సాక్షులు, గ్రామస్తుల ప్రకారం ఇటుక ట్రాక్టర్ కారణంగానే బోయిని సాయిలు మృతి చెందాడని ఎస్పీ శ్వేత తెలిపారు. పిట్లం కేసు విచారణలో వివరాలను ఆమె శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శవపరీక్ష జరిపిన వైద్యాధికారి ఇచ్చిన ఇవేదిక ప్రకారం మృతుడు మద్యం సేవించి ఉన్నట్లు తెలుస్తుందన్నారు. మృతుడి భార్య చెప్పిన ప్రకారం ఇంట్లో గొడవపడిన తర్వాత సాయిలు తన కూతురి ఇంటికి బయల్దేరాడన్నారు. మద్యం సేవించి ఉండడంతో కారేగావ్ శివారులో కంబాపూర్ వెళ్లే దారి మధ్య పడిపోగా అటుగా వెళ్తున్న ఎర్ర దుర్గయ్య ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త, వేగంగా నడుపడంతో సాయిలు పైనుంచి వాహనం వెళ్లిందన్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ అంబయ్య నేరాన్ని పెద్దల ముందు ఒప్పుకున్నాడన్నారు.

పత్తి ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

మద్నూర్: మండల కేంద్రంలోని పెద్ద శక్కర్గా రహదారిపై గల జీకే జిన్నింగ్ ఫ్యాక్టరీలో శనివారం సాయంత్రం షాట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలోని పత్తిని, పత్తి గింజలను వేరు చేసి రూయి తయారు చేస్తారు. రూయి తయారీలో ప్రమాదవశాత్తు షాట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగిందని ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులు పేర్కొన్నారు. గమనించిన సిబ్బంది ఫైర్ స్టేషన్‌కు సమాచారమివ్వడంతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని సిబ్బంది తెలిపారు.

MISSING

యువతి అదృశ్యం

బాల్కొండ: మెండోరా మండలం ఎస్సారెస్పీ కాలనీకి చెందిన సుంకరి స్రవంతి కనిపించడంలేదని శనివారం కేసు నమోదు చేసినట్లు మెండోరా ఎస్‌ఐ రాఘవేందర్ తెలిపారు. స్రవంతి నిర్మల్ జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ కళాశాలలో ఫైనలియర్ చదువుతోంది. గత డిసెంబర్ 30న ఇంట్లో నుంచి వెళ్లి కళాశాలల నుంచి పుస్తకాలు, ఇతర సామగ్రి తీసుకుని ఇంటికి వచ్చింది. 31న రాత్రి 10 గంటలకు ఇంట్లో నుంచి రూ.10 వేలు తీసుకుని వెళ్లింది. ఆమె పెద్దనాన్న మల్లేశ్‌కు ఫోన్‌లో ఇంటి నుంచి వెళ్తున్నానని, ఇక రానని చెప్పింది. అప్పటి నుంచి బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె తల్లి శనివారం సుంకరి లక్ష్మి ఫిర్యాదు చేసింది.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు
నిజామాబాద్
వాతావరణం
వాతావరణం

	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	30.4°	15.4°
నిజామాబాద్	30.6°	14.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్



హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్




మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

పలువురి మహిళలపై ఎలుగుబంటి దాడి



క్షతగాత్రులను పరామర్శిస్తున్న జెడ్పీటీసీ తానాజీరావు

గాంధారి(ఎల్లారెడ్డి): మండలంలోని దుర్గం జీపీ పరిధిలో గల లొంకతండా, జెమిని తండా, బీర్మ ల్ తండాల్లో శని వారం ఎలుగుబంటి బీభత్సం సృష్టించింది. పలువురి మహిళలపై దాడి చేసి తీ వ్రంగా గాయపర్చింది. లొంకతం డాకు చెందిన సంగీత, జెమిని తండాకు చెందిన జ్యోతి, సునీ త, శిరీష చేనులో శనగ పంటను కోస్తుండగా వారి ముగ్గురిపై దాడి చేసి గాయపర్చింది. అక్క డి నుంచి బీర్మల్ తండావైపు పరుగు తీసి తండా కు చెందిన లక్యా అనే మహిళపై దాడి చేసి గా యపర్చింది. వీరందరు మండల కేంద్రంలోని ఓ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్నారు. మొదట లొంకతండాలోకి ప్రవేశించి ఇంటి ముందు కూర్చున్న సంగీతపై దాడి చేసింది. ఆమె గట్టిగా కేకలు వేయడంతో ఇంట్లోకి ప్రవేశించి హడావుడి చేసి ఇళ్ల పక్కనే ఉన్న పంట పొలాల్లోకి పరుగులు తీసి జెమిని తండా శివారులో శనగ పంటను కోస్తున్న జ్యోతి, సునీత, శిరీషపై దాడి చేసింది. బీర్మల్ తండాకు చెందిన లక్యా అనే మహిళపై దాడి చేసి గాయపర్చింది. గమనించిన స్థానికులు, తండావాసులు గాయపడినవారిని వెంటనే మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు నర్సింగ్ హోంలో చికిత్సలు చేయిస్తు న్నారు. ఒకే రోజు మూడు తండాల్లో ఎలుగుబం టి దాడి చేయడంతో ఆయా తండాల వాసులు భయపడుతున్నారు. బాధితులను జెడ్పీటీసీ తానాజీరావు శనివారం పరామర్శిం చారు. జరిగిన సంఘటన గురించి బాధితులను జెడ్పీటీసీ అడిగి తెలుసుకున్నారు.

పదోన్నతి సీఐలకు విభాగాల కేటాయింపు

నిజామాబాద్ క్రైం(నిజామాబాద్ అర్బన్): ఎస్‌ఐ నుంచి ఇటీవల సీఐలుగా పదోన్నతి పొందిన ఇద్దరు సీఐలను హైదరాబాద్ ఇంటలీజెన్స్‌కు బదిలీ చేస్తూ శనివారం ఐజీ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతి పొంది న ఈ ఇద్దరికి గురువారం ఐజీ నిజామాబాద్ పోలీస్ కమి షనరేట్‌లోనే పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పి. మధును స్పెషల్ బ్రాంచ్ సీఐగా, నరేందర్‌రెడ్డిని నిజామా బాద్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. శనివారం వాటిని రద్దు చేస్తూ మధు, నరేం దర్‌రెడ్డిను హైదరాబాద్ ఇంటలీజెన్స్ విభాగానికి బదిలీ చేస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. వారిద్దరు ఎస్‌ఐలుగా ఉన్నప్పుడే హైదరాబాద్ ఇంటలిజెన్స్‌కు బదిలీ పెట్టుకు న్నారు. పదోన్నతి పొందిన మరో నలుగురు సీఐలు జి. నరే ష్‌కు నిజామాబాద్ క్రైం కంట్రోల్ స్టేషన్(సీసీఎస్) సీఐగా, ఇందూర్ జగదీష్‌కు(టాస్క్‌ఫోర్స్)కు, సురేష్‌కు కామారెడ్డి స్పెషల్‌బ్రాంచ్ సీఐగా, రాజశేఖర్‌కు సీసీఎస్ కామారెడ్డిలో పోస్టింగ్‌లు ఇస్తూ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

హైదరాబాద్ నుంచి ఇద్దరు సీఐల రాక..

హైదరాబాద్ ఇంటలిజెన్స్‌లో ప్రస్తుతం పనిచేస్తున రాజశేఖ ర్‌ను నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ సీఐగా, శ్రీరాం విజయ్ కుమార్‌ను నిజామాబాద్ మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా నియమిస్తూ ఐజీ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నిజా మాబాద్ ఎస్‌బీ సీఐగా పనిచేస్తున్న వెంకన్న కొద్దిరోజు లుగా బదిలీకి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఈయనను ఇక్కడే కొనసాగిస్తారా లేక బదిలీ చేసి, రాజశేఖర్‌కు బాధ్య తలు అప్పగిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. మహిళా పోలీస్‌స్టేషన్ సీఐగా పనిచేసిన నాగరాజు నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లటంతో అప్పటి నుంచి ఇక్కడ సీఐగా పోస్ట్ ఖాళీగా ఉంది. ఈ పోస్టులోకి విజయ్ కుమార్‌ను బదిలీ చేశారు.

గ్రామ బహిష్కరణ చేశారని ఫిర్యాదు

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ వీడీసీ సభ్యులు గ్రామ బహిష్కరణ చేశారంటూ స్థానిక గంగపుత్రులు శనివారం ఎస్‌ఐ స్వామీగౌడ్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామంలో చేపలను తక్కువ ధరకు కిలోకు రూ.90 విక్రయించాలని, క్వింటాలు చేపలు చెరువులో పడితే 50 కిలోలు వీడీసీకి ఇవ్వాలని తీర్మానం చేశారన్నారు. అలా చేయకుంటే గ్రామం నుంచి బహిష్కరించినట్లే అని తెలిపారన్నారు. వీడీసీ అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. టీఎస్ గంగ పుత్ర ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కావూరి వెంకటేశ్, అర్గనైసింగ్ కార్యదర్శి నరసింహ, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, బాల్కొండ మండల అధ్యక్షుడు గంగాధర్ పాల్గొన్నారు.

పేకాడుతున్న ఎనిమిది మంది అరెస్టు

కోటగిరి(బాన్సువాడ): మండలంలోని జల్లాపల్లిలో పేకాటడుతున్న ఎనిమిది మందిని శనివారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ రాజ్‌భరత్ రెడ్డి తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేశామన్నారు. దీనిలో ఎనిమిది మంది పట్టుబడ్డారని, వారి నుంచి రూ.4080 స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిపై కేసు

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముబారక్‌నగర్ గ్రామానికి చెందిన ఎన్.అనుజ్ఞ అనే వివాహిత తన భర్త, అత్తమామల వేధిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని బాధితురాలు పోలీసస్టేష న్‌లో శనివారం ఫిర్యాదు చేసింది. అనుజ్ఞ భర్త హరీష్‌కుమార్ తోపాటు మొత్తం నలుగురిపై అదనపు కట్నం కేసు నమోదు చేసినట్లు ఎస్‌హె చ్‌వో రూరల్ శ్రీధర్‌గౌడ్ తెలిపారు. ముబారక్‌నగర్‌కు చెందిన అనుజ్ఞ వినాయక్‌నగర్‌కు హరీష్‌కుమార్‌కు 2013లో వివాహం జరిగింద న్నారు. అనుజ్ఞకు మూడేళ్ల పాప ఉందని ఎస్‌ఐ తెలిపారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు..

దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసా దాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా– హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522



అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): జిల్లాలోని అన్ని ప్రభు త్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్య క్రమం సందర్భంగా ఫిబ్రవరి 9 నుంచి 15 వరకు అల్బెండజోల్ మాత్ర లను వేయించాలని డీఈవో రాజేష్ శనివారం తెలిపారు. ఒకటి నుంచి 19ఏళ్లలోపు పిల్ల లందరికీ మాత్రలను ఉచితంగా అందిస్తామన్నారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



49 చెరువులకు మరమ్మతులు

- 'మిషన్ కాకతీయ'కు రూ.10.59 కోట్లు
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వెల్లడి

సాక్షి, కామారెడ్డి: కామారెడ్డి నియోజక వర్గంలోమిషన్ కాకతీయ ఫేజ్–4 కింద 49 చెరువుల మరమ్మతుల కోసం రూ.10.59 కోట్లు మంజూరు చేసినట్లు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. బీబీపేట మండలంలో 10 చెరువుల కోసం రూ.1.66 కోట్లు, రామారెడ్డి మండలంలో నాలుగు చెరువులకు రూ.1.06 కోట్లు, భిక్కనూరు మండలంలో 9 చెరువులకు రూ.1.20 కోట్లు, మాచారెడ్డి మండలంలో 14 చెరువుల కోసం రూ.5.10 కోట్లు, దోమకొండ మండలంలో ఐదు చెరువులకు రూ.87.95 లక్షలు, కామారెడ్డి మండలంలో ఏడు చెరువులకు రూ. 67.51 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు.

బీబీపేట మండలంలో..

మండలంలోని జనగామలో రెడ్డివాని కుంటకు రూ.22 లక్షలు, నల్లపలుగు కుంటకు రూ.21.69 లక్షలు, బుడ్డ కుంటకు రూ.14.10లక్షలు, రామరెడ్డిపల్లిలో జంగిటోళ్ల కుంటకు రూ.16.86లక్షలు, మీమనికుంటకు రూ.18.85 లక్షలు, రాంచంద్రాపూర్‌లో ఏదుల్లకుంటకు రూ.17.40 లక్షలు, చిన్నసోమరాంకుటకు రూ. 18.96 లక్షలు, యాడారంలో కాశవోనికుంట కు రూ.11.86 లక్షలు, తూంకుంటకు రూ.13.90 లక్ష లు, దూదేకుల కుంటకు రూ.11.61లక్షలు మంజూరు చేశామన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి మండలలోని రెడ్డిపేటలో ఆనకుంటకు రూ.27.64 లక్షలు, అన్నారంలోని దేవునికుంటకు



మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ గంపగోవర్ధన్

రూ.19.70 లక్షలు, నాలమత్తడికి రూ.31.17లక్షలు, బుర్రకుంటకు రూ.27.90 లక్షలు వసూలు చేశారన్నారు.

భిక్కనూరులో..

మండలంలోని ఇసన్నపల్లిలో కుమ్మరికుంటకు రూ.19.05 లక్షలు, కాచాపూర్‌లోని బామనమ్మకుంటకు రూ.15.51 లక్షలు, పెద్దమల్లారెడ్డిలోని పాలకుంటకు రూ.12.06 లక్షలు, వెంకన్నవానికుంటకు రూ.3.60 లక్షలు, మల్లుపల్లిలోని పటేల్‌కుంటకు రూ.16.76 లక్షలు, అంతంపల్లిలోని ఎర్రకుంటకు రూ.16.46 లక్షలు, రామేశ్వర్‌పల్లిలోని ఎర్రకుంటకు రూ.16.16 లక్షలు, గొల్లవానికుంటకు రూ.7.82 లక్షలు, గుర్మల్ల కుంటకు రూ.13.50 లక్షలు మంజూరు చేశారు.

మాచారెడ్డిలో..

మండలంలోని ఎల్లుపుగొండలో బచులవానికుంటకు రూ.23.92 లక్షలు, సోమారంపేటలో మధువానికుంటకు రూ.30.984 లక్షలు, చుక్కాపూర్‌లో కొత్తకుంటకు రూ.27.39 లక్షలు, ఫరీదుపేటలో ఏడుతూముల చెరువుకు రూ.32 లక్షలు, లచ్చాపేటలో కర్రెంపోత ఆనికట్టుకు రూ.30.05 లక్షలు, పాల్వంచలోని పాల్వంచఆనకట్టుకు రూ.94.10 లక్షలు, సవసానికుంటకు రూ.27 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇసాయిపేటలోని పోపులవానికుంటకు రూ.68,85 లక్షలు, కుమ్మరికుంటకు రూ.10.90 లక్షలు, గన్‌పూర్(ఎం) గ్రామంలోని కన్నయ్యచెరువు కోసం రూ.33.80 లక్షలు, బీఆర్‌పల్లిలో ఎర్రకుంటకు రూ.32.70 లక్షలు, మాచారెడ్డిలోని అవుసులవానికుంటకు రూ.21.10 లక్షలు, రాజఖాన్‌పేటలోని తెట్టెకుంటకు రూ.14.10 లక్షలు, ఎల్లంపేటలోని మైసమ్మచెరువు కోసం రూ.63.70 లక్షలు మంజూరు చేసినట్టువివరించారు.

దోమకొండలో..

మండలంలోని సంగమేశ్వర్ కొత్తకుంటకు రూ.14.90 లక్షలు,దోమకొండలోని కొత్తకుంటకు రూ.17.50 లక్షలు, సంగంశెట్టికుంటకు రూ.18.20 లక్షలు, అంచనూర్‌లోని దుడొల్లకుంటకు రూ.20.75 లక్షలు, అంబారీపేటలోని రాగికుంటకు రూ.16.60 లక్షలు ఇచ్చామన్నారు.

కామారెడ్డి మండలంలో..

కామారెడ్డి మండలంలోని గర్గుల్‌లో పటాకులకుంటకు రూ.4.10 లక్షలు, ఎర్రకుంటకు రూ.8.99 లక్షలు, లింగాయిపల్లిలోని బతుకమ్మకుంటకు రూ.2.58 లక్షలు, అడ్లూర్ కుమ్మరికుంటకు రూ.3.20 లక్షలు, తిమ్మక్‌పల్లిలోని పెద్దన్నకుంటకు రూ.15.90 లక్షలు, రాఘవాపూర్‌లోని నర్సారెడ్డికుంటకు రూ.7.9 4 లక్షలు, టేక్రియాల్ మమ్మాయికుంటకు రూ.24.80 లక్షలు మంజూరు చేశామని, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని నీటిపారుదల శాఖను ఆదేశించినట్లుపేర్కొన్నారు.



శిథిల బడి

రాజంపేట: మండలంలోని గుండారం పరిధిలోని లేతమామిడి తండాలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. దీంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులతో పిల్లల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ పాఠశాలలో 1నుంచి 5వ తరగతి వరకు ఉన్న పాఠశాలలకు అదనపు గదులు లేక ఒకే తరగతి గదిలో అన్ని క్లాసులు చెబుతున్నారు. ఈ భవనంలో మద్యంసీసాలు కూడా ఉన్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 94942 60200

న్యూస్ బాక్స్

సోమారంపేటలో సహపంక్తి భోజనం



మాచారెడ్డి: మండలంలోని సోమారం పేట ఉన్నత పాఠశాలలో టీఆర్‌ఎస్ నా యకులు విద్యార్థుల తో సహఫంక్తి భోజ నం చేశారు. మ ధ్యా హ్నా భోజనంలో వెజ్‌బిర్యానీ ప్రారంభించిన సందర్భంగా వారు సహఫం క్తి భోజనం చేశారు.కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీజ్ గ్రామస్తులు గణేశ్, ఫీల్డ్‌అసిస్టెంట్ దేవేందర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నారాయణ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ప్రవీణ్‌నాయక్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి, మల్లేశ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

'అన్నదానం మహాదానం'



కామారెడ్డి అర్బన్: ఆ కలితో వున్న వారికి అన్నం పెట్టడమే మ హాసేవా కార్యక్రమ మని కామారెడ్డికి చెం దిన వ్యాపారస్తుడు గబ్బుల బాలయ్య అన్నారు. కామారెడ్డి పట్టణం పంచముఖి అంజనేయ, ప్రసన్న వేంకటేశ్వరాలయంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయకమిటీ ధర్మకర్తలు చేసిన విజ్ఞప్తి మేరకు ఏడాది పాటు తాను అన్నదానం చేయడానికి బియ్యం, పప్పులు, వస్తువుల అందజేశామన్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గైని శ్రీనివాస్‌గౌడ్, ధర్మకర్తలు తృప్తి అనిల్‌కుమార్, కౌన్సిలర్లు కుంబాల రవి, ముప్పారపు ఆనంద్, గబ్బుల లక్ష్మీపతి పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

26లోపు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

కామారెడ్డిటౌన్: ఈనెల 26వ తేదీ లోపు 100శా తం మరుగుదొడ్లు నిర్మాణాలు పూర్తి కావాలని మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 04,22 వార్డులో పర్యటించారు. కాలనీలో మరుగుదొడ్డి, సెప్టింక్ ట్యాంక్ నిర్మాణాలు లేని ఇంటి యజమానులకు హెచ్చరించారు. స్వచ్ఛకామారెడ్డికి ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఓడీఎఫ్ పట్టణంగా ప్రకటించకముందే నిర్మాణాలు చేపట్టాలని దరఖాస్తులు చేసుకోవాలని తర్వాత దరఖాస్తులు చేసుకున్నా డబ్బులు రావన్నారు. పారిశుధ్య పనుల పై జవాన్లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తడి–పొడి చెత్త వేర్వేరుగా సేకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ పర్వేజ్, కు మార్ తదితరులున్నారు.



నాల్గో వార్డులో పర్యటిస్తున్న కమీషనర్ రామాంజనేయరెడ్డి

ప్రతినిధులకు సన్మానం

కామారెడ్డి టౌన్: రాష్ట్ర టీఎన్‌జీవోస్ అధ్యక్షుడు కారెం రవీందర్‌రెడ్డి, రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవిప్రసాద్‌ను కామారెడ్డి జిల్లా టీఎన్‌జీవోస్ నాయకులు కలిశారు. శనివారం నిజామాబాద్‌లో జరిగే కార్యక్రమానికి వెళ్తూ టేక్రియాల్ బైపాస్ వద్ద కాసేపు ఆగడంతో జిల్లా అధ్యక్షుడు దయానంద్, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, కోశాధికారి నాగరాజు కలిశారు. పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఎల్లారెడ్డి తదితరులున్నారు.



రవీందర్‌రెడ్డి, దేవిప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పాడుబడ్డ బావిని పరిశీలించిన అధికారులు

- వెంటనే పూడ్చేయాలని యజమానికి ఆదేశం



బావిని పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు

సాక్షి ఎఫెక్ట్..

మాచారెడ్డి: మండలంలోని ఇసాయిపేటలో జనావాసాల మధ్య ఉన్న పాడుబడ్డ బావిని శనివారం ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు పరిశీలించారు. 'సాక్షి'లో ప్రమాదకరంగా పాడుబడ్డ బావి గురించి కథనం శుక్రవారం ప్రచురితమైన విషయం విదితమే. దీంతో స్పందించిన కలెక్టర్ సత్యనారాయణ ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామానికి వెళ్లి బా విని పరిశీలించి ఆ బావి యజమానిని పిలిచి బావి ని పూడ్చివేయాలని ఆదేశాలిచ్చారు. దీంతో ఆ బావి యజమాని నెలరోజుల్లో బావిని పూడ్చివేయిస్తానని హామీ ఇచ్చారు.

నేడు ఉచిత కంటి పరీక్షలు

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి వీ.టి.ఠాకూర్ మెమోరియల్ ట్రస్టు, బాంబేక్లాత్‌హౌస్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం గోదాంరోడ్‌లోని లయన్స్ కంటి ఆస్పత్రిలో ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేయడంతో అద్దాలు అందిస్తున్నట్లు ప్రతినిధి వీ.టీ.లాల్ తెలిపారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం



తెయూ(డిచ్‌పల్లి): సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు పొంది తొలిసారి టీయూకు వచ్చిన కేయూ ఆర్థిక శాస్త్ర ప్రొఫెసర్ మనూజాదేవిని శనివారం రిజిస్ట్రార్ శివశంకర్ శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు పొందడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డుతో తన అధ్యాపక వృత్తిలోనూ, పరిశోధనలోనూ మహిళా సంక్షేమం, అభ్యుదయం దిశగా కృషి చేయడంలో మరింత బాధ్యత పెరిగిందన్నారు.

అభివృద్ధిలో రసాయన పరిశోధనలు కీలకం

-యూనివర్సిటీ ఆఫ్ క్వాజుల్ నాటాల్ సైంటిస్ట్ ప్రొఫెసర్ శ్రీకాంత్

తెయూ(డిచ్‌పల్లి): ప్రపంచ శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధిలో రసానియక శాస్త్ర పరిశోధనలు కీలకంగా నిలుస్తాయని దక్షిణాఫ్రికా దేశానికి చెందిన యూనివర్సిటీ ఆఫ్ క్వాజుల్ నాటాల్ సైంటిస్ట్, ప్రొఫెసర్ జొన్నలగడ్డ శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ యూనివర్సిటీలో ఫార్మాసూటికల్ కెమిస్ట్రీ విభాగంలో శనివారం రసానియక శాస్త్ర పరిశోధకులకు నిర్వహించిన ఓరియెంటేషన్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రసాయన శాస్త్ర విద్యార్థులకు పరిశోధనా రంగంలో, ఉద్యోగ రంగంలో అత్యున్నత అవకాశాలున్నాయన్నారు. రసానియక శాస్త్రపరిశోధకులు ఉత్తమ ప్రమాణాలతో తమ పరిశోధనలను వెలువరించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ వాతావరణం అనుకూలంగా ఉంటుందన్నా రు. పరిశోధనలకు అనుగుణమైన భౌగోళిక పరిస్థితులు టీయూ పరిసర ప్రదేశాల్లో ఉన్నాయని, ఇక్కడి పరిశోధకులు మిశ్రమ పరిశోధనలను వెలువరించే అవకాశం ఉంటుందన్నారు. ఫార్మాసూటికల్ విభాగాధిపతి డాక్టర్ వాసం చంద్రశేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ శిరీష, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, అకడమిక్ కన్సల్టెంట్స్, పరిశోధక విద్యార్థులు, వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల విద్యార్థులున్నారు.



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ శ్రీకాంత్

20 నుంచి ఇంటిగ్రేటెడ్ కోర్సుల పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ కోర్సులు ఐఎంబీఏ, అప్లయిడ్ ఎకనామిక్స్, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో మొదటి సెమిస్టర్ పరీక్షలు ఈనెల 20 నుంచి ప్రారంభమవుతాయని సీవోఈ యాదగిరి తెలిపారు. ఇదివరకు ప్రకటించినట్లుగా ఈనెల 18 నుంచి కాకుండా 20 నుంచి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని కోరారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు.

క్యాంపస్ కబుర్లు

జాతీయ యువ ఉత్సవాలకు ఎంపిక



వినోద్



భవాని

బాన్సువాడ టౌన్: ఢిల్లీలో ఈనెల 12 నుంచి జరిగే జాతీయ యువ ఉత్సవాలకు బాన్సువాడకు చెందిన యువ చేయూత చైర్మన్ వినోద్, సభ్యురాలు భవాని ఎంపికయ్యారు. ఈ విషయాన్ని యువ చేయూత సంస్థ డైరెక్టర్ సాకేత్ తెలిపారు. కేంద్ర యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో ఈ జాతీయ యువ ఉత్సవాలు నిర్వహించనున్నారు.

ఆర్థికశాస్త్రంలో మరో డాక్టరేట్ ప్రదానం

తెయూ(డిచ్‌పల్లి): టీయూ ఆర్థికశాస్త్ర విభాగంలో డాక్టర్ కొండా రవీందర్‌రెడ్డి మార్గనిర్దేశంలో మరో డాక్టరేట్ ప్రదానమైంది. 'ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం-అమలు' అనే అంశంపై దేవా శ్రీనివాస్ పరిశోధన చేసి, శనివారం తెయూ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్‌లో బహిరంగ మౌఖిక పరీక్ష నిర్వహించారు. దీనికి ఎగ్జామినర్‌గా కేయూ ఆర్థికశాస్త్ర విభాగం ప్రొఫెసర్ మనూజాదేవి హాజరాయ్యారు. వివిధ ప్రశ్నలను పరిశోధకుడిని అడిగారు. అతడు ప్రస్తుతం హైదరాబాద్ కూకట్‌పల్లి ప్రగతి డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. శ్రీనివాస్‌ను టీయూ వీసీ సాంబయ్య, రిజిస్ట్రార్ శివశంకర్ ప్రత్యేకంగా అభినందించారు. సీవోఈ యాదగిరి, ఆర్థికశాస్త్ర విభాగాధిపతి జాన్సన్, పాఠ్యప్రణాళిక సంఘ చైర్మన్ డాక్టర్ స్వప్న, వైస్‌ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు డాక్టర్ సంపత్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దత్తహరి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎనిమిది మంది సీనియర్ రెసిడెంట్‌ల తొలగింపు

నిజామాబాద్‌అర్బన్:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ అస్పత్రిలో ఎనిమిది మంది సీనియర్ రెసిడెంట్‌లను తొలగిస్తూ శనివారం డీఎంఈ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. తరచూ ఆస్పత్రికి గైర్హజరు కావడం జరుగుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలగించినవారిలో రేవంత్, రాజశేఖర్, సుజాత, శివరాజ్, శ్రీకాంత్, పూజారి ఉపేంద్ర, రాజేశ్వర్, పూజారి గౌతమి ఉన్నారు. ఈ మేరకు ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములుకు ఉత్తర్వులు అందాయి.

జాతీయ యువజనోత్సవాలకు వర్సిటీ వలంటీర్లు

తెయూ(డిచ్‌పల్లి): ఢిల్లీ సమీపంలో గల నోయిడాలో జరిగే జాతీయస్థాయి యువజనోత్సవాలకు తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఎంపికైనట్లు కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణాబాయి తెలిపారు. వర్సిటీ పరిధిలోని 103 ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుంచి అత్యున్నత ప్రతిభ కనబర్చిన వలంటీర్లు సాయిలు, అజారుద్దీన్ (తెయూ), యోగేశ్(గిరిరాజ్), పవన్(ఆర్మూర్) ఎంపికయ్యారన్నారు. ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు జరిగే యువజనోత్సవాలకు వెళ్తున్న విద్యార్థులను శనివారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.శివశంకర్ అభినందించారు. ఎంపికైన వారు యువజనోత్సవాల్లో శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, శాస్త్రీయ నృత్యం, సంప్రదాయ వాయిద్యాలు(తబల, హార్మోనియం, మురళి, వీణ, మృదంగం), చిత్రలేఖనం, రంగోళి, స్పాట్ ఫొటోగ్రఫీ, డ్రామా, ఏకాంకిక, క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన తదితర సాంస్కృతిక అంశాల్లో ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.



వలంటీర్లను అభినందిస్తున్న రిజిస్ట్రార్ శివశంకర్

వందశాతం ఉత్తీర్ణత కోసం కృషి చేస్తున్నాం

ఉమ్మడి జిల్లాల డీఐఈవో ఒడ్డెన్న

మద్నూర్(జుక్కల్):

ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేస్తున్నామని డీఐఈవో ఒడ్డెన్న అన్నారు. మండల కేంద్రంలోని రాంసుఖ్ బాల్‌ముకుంద్ ఇనాని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడారు. లెక్చరర్లు పాఠాలు ఎలా చెబుతున్నారని ఆరా తీశారు. విద్యార్థులు కష్టపడి చదివేందుకు లెక్చరర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కళాశాలలో రికార్డు అసిస్టెంట్ లేదని, కళాశాలకు ప్రహరీ లేక సమస్యలు వస్తున్నాయని కళాశాల ప్రిన్స్‌పాల్ హయగ్రీవ్ డీఐఈవో దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలలో సమస్యలున్నట్లు తాను ఇక్కడికి వచ్చాక తెలియజేయడమేంటని ఆయన ప్రిన్స్‌పాల్‌పై అసహనం వ్యక్తం చేశారు. కళాశాలలో సమస్యలుంటే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



మద్నూర్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో ఒడ్డెన్న

తపాలా జీవిత బీమాతో గ్రామీణులకు మేలు

-పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ సుచిస్మిత స్వేన్

భిక్కనూరు: గ్రామీణ ప్రాంత ప్రజలకు తపాలా జీవిత బీమాతో మేలు చేకూరుతుందని నిజామాబాద్ డివిజన్ పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ సుచిస్మిత స్వేన్ అన్నారు. శనివారం మండలంలోని గుర్జకుంటలో ఇంటింటికీ తపాలా జీవిత బీమాను అందించి ఆ గ్రామాన్ని తపాలా జీవిత బీమా గ్రామంగా ప్రకటించారు. గ్రామంలోని 376 ఇండ్లు ఉండగా ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్కరూ ఈ బీమా పథకంలో సభ్యులుగా చేరడం అభినందనీయమన్నారు. ప్రైవేట్ ఫైనాన్స్‌లను నమ్మి మోసపోవద్దని, ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బులను పోస్టాఫీస్‌లో డిపాజిట్ చేసుకుంటే డబ్బులకు గ్యారంటీతోపాటు వడ్డీ కూడా లభిస్తుందన్నారు. సర్పంచ్ పుట్ట భూపాల్, పోస్టల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, సబ్‌పోస్ట్‌మాస్టర్ మురళి, బీపీఎం సుధాకర్, వీడీసీ సభ్యులు ఉన్నారు.



గుర్జకుంటలో తపాల జీవిత బీమా పత్రాలను అందుకున్న గ్రామస్తులు

ఏ దేశమేగినా..

ఉమ్మడి జిల్లాలో 6 వేల మందికి పైగా..

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుంచి అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో స్థిరపడ్డవారు 6 వేలకుపైగా ఉంటారని అంచనా. సాఫ్ట్‌వేర్, వైద్య రంగాల్లోనే ఎక్కువ మంది స్థిరపడ్డారు. వారిలో కొందరు తమ సొంత ఊరిని మరిచిపోకుండా అప్పుడప్పుడూ వచ్చి వెళ్తున్నారు. బంధువుల పెళ్లిళ్లు, దగ్గరి వాళ్లు చనిపోయిన సందర్భాల్లో స్వదేశానికి వస్తున్నారు. ఇక్కడి ప్రేమాభిమానాలను పొంది తిరిగి వెళుతున్నారు. ఇక్కడికి వచ్చినపుడు ప్రజలు పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన కొందరు తమకు తోచిన సాయం అందించడమో, తిరిగి విదేశాలకు వెళ్లిన తరువాత తాము ఏ రకంగా సాయపడగలమన్న దానిపై స్నేహితులతో చర్చించుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటివి చేస్తున్నారు.

- పుట్టిన ఊరిని మరవని ప్రవాసులు
- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చేయూత
- విద్య, ఆధ్యాత్మిక రంగాలకు ఇతోధిక సాయం
- ఆదర్శంగా నిలుస్తున్న ఎన్ఆర్ఐలు

సాక్షి, కామారెడ్డి: కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో వేలమంది అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ, మలేషియా, సింగపూర్ తదితర దేశాల్లో ఉన్నత స్థితిలో స్థిరపడ్డారు. వారిలో కొందరు మాత్రం తాను పుట్టిన ఊరి కోసం పరితపిస్తున్నారు. సొంతూరికి కొంతైనా చేయాలని పలు సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తున్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్య రంగాలతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారు. తమ గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు అవసరమైన ప్లాంట్ల ఏర్పాటు, అలాగే ఆలయాల నిర్మాణాలు, నిర్మించిన ఆలయాల అభివృద్ధి, ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం, ఇలా పలు సేవా కార్యక్రమాలకు తమకు తోచిన సాయం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విదేశాల్లో స్థిరపడిన వందలాది మంది భారతీయులు తాము పుట్టి పెరిగిన ఊరికి ఎంతో కొంత సాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు.

సేవల్లో ముందు..

విదేశాల్లో స్థిరపడిన వారిలో కొందరు తాము పుట్టిన ఊరికి ఎన్నో రకాల సేవలు చేస్తున్నారు. కొందరు తాము చిన్నపుడు చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం, కంప్యూటర్లు సమకూర్చడం, ఇతర సౌకర్యాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మరికొందరు తమ గ్రామస్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంకొందరు గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్యూరిఫైడ్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి చేయూతనిస్తున్నారు. కొందరు గ్రామాల్లో ఆలయాల అభివృద్ధి, నిర్మాణాలు తదితర కార్యక్రమాలకు సహాయం చేస్తున్నారు. కొందరు పేదల పెళ్లిళ్లకు చేయూతనిస్తున్నారు. మరికొందరు పేద పిల్లల ఉన్నత చదువులకు సాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఈనెల 9న ప్రవాసీ భారతీయ దివస్

NRI

ఈ దేశం నాకేమిచ్చిందని కాకుండా ఈ దేశానికి మనం ఏమిచ్చామని ఆలోచించేవారు అరుదు. ఉన్నత ఉద్యోగాల కోసం ఖండాంతరాలు దాటి అక్కడ స్థిరపడినవారు ఎందరో ఉన్నారు. అక్కడ ఉన్నతంగా ఎదిగిన ఎందరో తమ మూలాలను మరిచిపోకుండా పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈనెల9న ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈవారం వీకెండ్..

విదేశాల్లో మన ముద్ర

సొంతంగా వ్యాపారాలు నిర్వహిస్తూ సత్తాచాటుతున్న జిల్లా వాసులు
ఉన్నత స్థాయి ఉద్యోగాలను నిర్వహిస్తున్న విద్యాధికులు
గల్ఫ్‌లో ఉమ్మడి జిల్లా నుంచి లక్షకుపైగానే కార్మికులు

మోర్తాడ్(బాల్కొండ):

గల్ఫ్ అనగానే అక్కడ పనిచేసే మన కార్మికులే గుర్తుకు వస్తారు. కార్మికులే కాకుండా ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడినవారు, వ్యాపారాలు నిర్వహిస్తూ సత్తా చాటుతున్న వారు కూడా చాలా మంది ఉన్నారు. గల్ఫ్ దేశాల్లో మనకంటూ ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన జిల్లావాసులు చాలా ఉన్నారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల నుంచి దుబాయ్, ఒమన్, దోహాఖతర్, సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్, బహ్రెయిన్ లాంటి గల్ఫ్ దేశాలతో పాటు అఫ్ఘానిస్తాన్, అజర్‌బాయ్‌జాన్, జోర్డాన్, సౌత్ ఆఫ్రికా, న్యూజిలాండ్, లండన్, సింగపూర్, మలేషియా, అమెరికా, ఆస్ట్రేలియా తదితర దేశాల్లోనూ అన్ని రంగాల్లోనూ పని చేస్తున్నారు. ప్రధానంగా గల్ఫ్ దేశాల్లోనే మనవారు ఎక్కువగా ఉన్నారు. ఉమ్మడి జిల్లాలకు పలువురు ఆయా దేశాల్లో సొంతంగా వ్యాపారం, కంపెనీలను నిర్వహిస్తున్నారు. దుబాయ్, కువైట్‌లో కన్‌స్ట్రక్షన్ కంపెనీలను నిర్వహిస్తున్న వారిలో మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన కుంట శివారెడ్డి, దాసరి సంతోష్, ఏర్గట్లకు చెందిన గుల్లె రాజేశ్వర్, ఆర్మూర్‌కు చెందిన గంగాధర్‌లు ఉన్నారు. నిర్మాణ పనులను కాంట్రాక్టు తీసుకుని వీరి వద్ద ఉన్న కార్మికులతో పనులు చేయిస్తున్నారు. కుంట శివారెడ్డి వద్ద పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లకు చెందిన దాదాపు 150 మంది కార్మికులు ఉన్నారు. బషీరాబాద్‌కు చెందిన పోలీసు సాగర్, పోలీసు రాధాకిషన్, పోలీసు రమేశ్‌లు అన్నదమ్ములు వీరు దోహాఖతర్‌లో సొంతంగా సూపర్‌మార్కెట్‌లను నిర్వహిస్తున్నారు. వీరిలో సాగర్ ఇప్పుడు స్వగ్రామంలో ఉంటూ ఇక్కడి జొన్నలను గల్ఫ్ దేశాలకు దాణా కోసం ఎగుమతి చేస్తున్నాడు. రమేశ్ ఖతర్‌ను వదలి దుబాయ్‌లో వ్యాపారం చేస్తున్నాడు. వీరి సమీప బంధువు సురేందర్ కూడా ఖతర్‌లో వ్యాపారం చేస్తున్నాడు. తాళ్లరాంపూర్‌కు చెందిన గంగాధర్ దుబాయ్‌లో పేయింటింగ్ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. మన జిల్లా కార్మికులతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల నుంచి కార్మికులను దుబాయ్‌కు తీసుకువెళ్లి వారితో పనులు చేయిస్తున్నాడు. ఏర్గట్లకు చెందిన ముగ్గురు అన్నదమ్ములు ఇక్కడ ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసి దుబాయ్‌లోనే కంపెనీలను నిర్వహిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో సొంతంగా వ్యాపారం, కంపెనీలను నిర్వహిస్తున్న వారు మొదట కార్మికులుగా పని చేయడానికి వెళ్లారు. అయితే వీరు తమ తెలివిని ప్రదర్శించి పెట్టుబడులను సమకూర్చుకుని వ్యాపారంలో సక్సెస్ అయ్యారు. తిమ్మాపూర్‌కు చెందిన గుర్రం సదానంద్ 20 ఏళ్ల కింద స్టార్ హోటల్‌లో క్లీనింగ్ కార్మికుడిగా పని చేయడానికి వెళ్లాడు. ఆయన హోటల్ యజమానికి నమ్మినబంటుగా ఉండి ఇప్పుడు అదే హోటల్‌కు మేనేజర్‌గా పని చేస్తున్నాడు. ఇలా ఎంతో మంది ధైర్యంతో ముందడుగు వేసి గల్ఫ్‌లో సత్తాచాటుతున్నారు.

ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాను



దుబాయ్‌లో కంపెనీ ఏర్పాటు చేయడానికి లైసెన్స్ పొందాను. నేను మొదట భవన నిర్మాణం పనిలో కార్మికుడిగా దుబాయ్‌కి వెళ్లాను. కష్టాన్ని ఇష్టంతో నెట్టుకువచ్చి సొంతంగా కంపెనీ ఏర్పాటు చేశాను. ఎంతో కష్టపడి ఒక స్థితికి చేరుకున్నాను.

– కుంట శివారెడ్డి, తిమ్మాపూర్ వాసి

రెండు దేశాల్లో కంపెనీలు



దుబాయ్, కువైట్‌లలో రెండు కంపెనీలను నిర్వహిస్తున్నాం. మొదట కువైట్‌లోనే కంపెనీ ఏర్పాటు చేశాం. ఆ కంపెనీ సక్సెస్ కావడంతో దుబాయ్‌లో ఏర్పాటు చేయడానికి కృషి చేశాం. మాకు ఉపాధి లభిస్తుంది. కొంత మందికి ఉపాధి కల్పిస్తున్నాం.

– గుల్లె రాజేశ్వర్, ఏర్గట్ల వాసి

ఉపాధి కల్పించడానికి అవకాశం



దుబాయ్, కువైట్‌లలో కంపెనీలను నిర్వహించడం వల్ల ఎంతో మందికి ఉపాధిని కల్పించడానికి అవకాశం ఏర్పడింది. ఉపాధి చూపడం వల్ల మాకు ఎంతో సంతోషం కలిగింది. అయితే గల్ఫ్ దేశాల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అవుతుంది.

– దాసరి సంతోష్, తిమ్మాపూర్ వాసి

NRI


సొంతూరి

పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్న ప్రవాస భారతీయుల

▪ పాఠశాలలు, ఆలయాల నిర్మాణాలు ▪

▪ ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి జిల

విదేశాల్లో స్థిరపడిన ఎందరి
సొంత గడ్డ కోసం కృషి చేస్తు
డబ్బులో కొంత సొంతూరి
గ్రామాల్లో ఆలయాలు, పాఠ
సహాయం అందిస్తునా
అనాథలు, వృద్ధులక
ఆదర్శంగా



రూ.40 లక్షలతో ఆలయ నిర్మాణం



ఇందల్వాయి సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయం

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): సొంత ఊరి కోసం ఏదైనా బృహత్తర దైవ కార్యక్రమం చేపట్టాలనుకున్నారు ఇందల్వాయి గ్రామానికి చెందిన సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులు. అనుకున్నదే తడవుగా వివిధ దేశాల్లో ఉన్న సుమారు 200 మంది కలిసి కమిటీలుగా ఏర్పడ్డారు. అలా ఏర్పడిన కమిటీలన్నీ చర్చించుకొని 2000 సంవత్సంలో గ్రామంలో సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. అప్పటినుంచి ప్రతి సభ్యుడు ప్రతి నెలా తన వంతుగా కొన్ని డబ్బులను కమిటీల వారీగా పోగేస్తూ వచ్చారు. తమ ఆలోచనను గ్రామంలో ఉన్న పెద్దలకు తెలపగా వారు కూడా ఉత్సాహంగా ఇక్కడ వారి ఆలోచనను అమలు పర్చేందుకు సిద్ధమయ్యారు.

రూ. 16 లక్షలతో భూ సేకరణ

2000 సంవత్సరంలోనే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ముఖ ద్వారం వద్ద జాతీయ రహదారికి పక్కన నాలుగు ఎకరాల భూమిని ఎకరాకు రూ. 4 లక్షల చొప్పున కొనుగోలు చేశారు. ఆ సంవత్సరంలోనే ఆలయ నిర్మాణ పనులను చేపట్టి శరవేగంగా పనులు జరిపించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా డబ్బులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గల్ఫ్‌లో ఉన్న యువకులు వెనకడుగు వేయకుండా ఇంటికి పంపే డబ్బులు కూడా ఆలయం కోసం పోగేశారు. వారి పట్టుదలకు గ్రామ ప్రజల కృషి తోడై చివరకు 2002లో సాయిబాబా ఆలయం సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తి చేసుకుంది. అదే సంవత్సరం మార్చి 23న అంగరంగ వైభవంగా సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్టించారు.

ఆలయ నిర్వహణ గల్ఫ్ సంఘానిదే..

విగ్రహ ప్రతిష్టాపన జరిగిన నాటి నుంచి 15 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణ బాధ్యతలు పూర్తిగా సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులే చూసుకుంటున్నారు. ప్రతియేటా మార్చి 23న ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. దాంతోపాటు ప్రతి గురువారం భక్తులకు సాయి సన్నిధలో అన్నదానం చేస్తారు. 15 ఏళ్లుగా ఆలయ కమిటీలో సభ్యుల సంఖ్య 300 దాటడంతో ఆలయంలో కల్యాణ మండపం, విశ్రాంతి షెడ్లు, మామిడి చెట్ల పెంపకం కోసం ఆలయ కమిటీ సభ్యులు అదనంగా మరో రూ. 30 లక్షలు ఖర్చు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. తమకు దారి చూపిన దైవానికి గుడి కట్టించడం చాలా ఆనందంగా ఉందని, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ఇక్కడకు వచ్చే ఎంతోమంది భక్తుల కోరికలను సాయిబాబా తీర్చాలని సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులు తెలిపారు.

సాయినాథుడి ఆశీర్వాదం



“ఇందల్వాయికి చెందిన యువకులు గల్ఫ్‌కు వెళ్లి ఎంతో కష్టపడి భక్తితో కట్టుకున్న సాయిబాబా ఆలయంలో పూజారిగా ఉంటూ బాబాకు పూజలు చేస్తున్నందుకు గర్వపడుతున్నాను. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఆలయం నిర్మించిన గల్ఫ్ యువకులకు సాయిబాబా ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటాను.

– కాందళై గోపాలాచారి, ఆలయ పూజారి”

ప్రభుత్వ బడిపిల్లలకు చేయూత

కామారెడ్డి క్రైం: బాగా చదువుకుని ఉన్నతస్థానంలో నిలవడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు చేయూతనందించాలని ముందుకువచ్చాడు ఓ ఎన్‌ఆర్‌ఐ యువకుడు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన తృప్తి శోభ హన్మాండ్లుల కుమారుడైన పవన్ కుమార్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తనవంతు సహాయంగా రూ. 50వేల విలువ గల రెండు కంప్యూటర్లను ఇటీవల బహుమతిగా అందజేశాడు. అమెరికా నుంచి కంప్యూటర్ల కోసం డబ్బులు పంపించగా అతని కుటుంబ సభ్యులు పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమక్షంలో కంప్యూటర్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల చదువులకు తనవంతు సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెబుతున్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ తాను పుట్టి పెరిగిన ప్రాంతంలోని విద్యార్థుల గురించి ఆలోచిస్తూ సహాయం అందించడంపై పలువురు అతడిని అభినందిస్తున్నారు.



పాఠశాలకు కంప్యూటర్లను అందజేస్తున్న పవన్‌కుమార్ కుటుంబ సభ్యులు

పరోపకారమే పరమావధిగా..

బాన్సువాడ: ఎంతో ఉన్నత స్థానానికి ఎదిగినా కన్న భూమిని మరువలేదు ఆ ఎన్‌ఆర్‌ఐ. లక్షలాది రూపాయలు వెచ్చించి సొంత ఊరిలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు అమెరికాలో స్థిరపడ్డ ఎన్‌ఆర్‌ఐ మోహన్‌రెడ్డి. నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామం. బాల్ రెడ్డి –రుకుంబాయ్‌ల కుమారుడైన పట్లోల మోహన్‌రెడ్డి ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు నెమ్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఇంటర్ నిజామాబాద్‌లో, డిగ్రీ, పీజీ, ఉస్మానియా క్యాంపస్‌లో పూర్తి చేశారు. ఎంటెక్, జేఎన్‌టీయూ కళాశాలలో పూర్తిచేయగా, సాఫ్ట్‌వేర్ రంగంలో ఆయన పీహెచ్‌డీ పట్టా సైతం పొందారు. 1991లో తొలిసారిగా అమెరికా వెళ్లిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం ఆయనకు అమెరికా పౌరసత్వం కూడా ఉంది.

కన్న ఊరి కోసం..

డబ్బు సంపాదించడం మొదలు పెట్టగానే చాలా మంది తమ ఊరిని, తల్లిదండ్రులను కూడా మరిచిపోతున్న రోజులివి. దీనికి భిన్నంగా మోహన్‌రెడ్డి కన్న ఊరి కోసం ఏదో చేయాలన్న తలంపుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించారు. నెమ్లి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రహరీకి రూ. 1.5 లక్షలు, నెమ్లి రామ మందిరం నిర్మాణానికి రూ. 1.5 లక్షలు, హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షలు, మజీద్ ప్రహరీకి రూ. 50వేలు నగదును ఆర్థిక సహాయంగా అందించారు. వీటితో పాటు ఐదేళ్ల క్రితం ప్రతి పేదవాడికి వైద్యం అందాలన్న లక్ష్యంతో గ్రామంలో ద్వారకామయి చారిటబుల్ హాస్పిటల్ ప్రారంభించారు. దీనికోసం ఆయన ప్రతి నెలా రూ. లక్ష కేటాయించారు. అయితే వైద్యుల కొరత కారణంగా ఈ ఆస్పత్రి సక్రమంగా పని చేయకపోవడంతో కొన్ని రోజులు మూసి ఉంచారు. ఇటీవల మోహన్‌రెడ్డి ఈ ఆస్పత్రిని ప్రభుత్వానికి ఇవ్వడంతో ఇక్కడ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు.

సాయిబాబా మందిర నిర్మాణం

గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన మోహన్‌రెడ్డి పదేళ్లక్రితం గ్రామ శివారులో సాయిబాబా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. కొందరు దాతల సహాయంతో రూ. 3.5 కోట్లతో నిర్మించారు. ఆరు నెలలకొకసారి అమెరికా నుంచి ఈ ఆలయానికి వచ్చి దర్శించుకోవడం ఆయనకు ఎంతో సంతప్తినిస్తుందంటారు.



నెమ్లిలో సాయిబాబా ఆలయం, (ఇన్‌సెట్లో) పట్లోల మోహన్‌రెడ్డి

కలిసి కట్టుగా..

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన కల్వరాల్ యువకులు సొంత ఊరిపై ఉన్న మమకారాన్ని మాత్రం వీడలేదు. గ్రామాన్ని ప్రగతి పథంలో నడపాలని నడుం బిగించారు. చేయి చేయి కలిపారు. సంపాదించిన దానిలో కొంత భాగమైన గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం కృషి చేస్తున్నారు. కల్వరాల్ గ్రామంలో ఇంటికి ఒక్కరు లేదా అంతకంటే ఎక్కువ మంది తప్పనిసరిగా దుబాయికి వెళ్లిన వారే ఉంటారు. ఇలా గ్రామం నుంచి విదేశాలకు వెళ్లి వారు వంద మందికి పైగానే ఉంటారు. వీరంతా కలిసి దుబాయ్‌లో 'కల్వరాల్' గ్రామ సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంఘంలో దుబాయ్‌లో ఉన్న గ్రామానికి చెందిన ప్రతి ఒక్క యువకుడు ఎంతో కొంత డబ్బును సంఘంలో వేస్తున్నారు. ఆ డబ్బులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



కల్వరాల్‌లో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం

చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు


- దుబాయ్‌లోని కల్వరాల్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో రూ. 25 లక్షల వ్యయంతో శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించారు.
- రూ. 5 లక్షలతో శ్రీ కృష్ణమందిరానికి ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం చేపట్టారు.
- నిరుపేద యువకులు ఉంటే వారికి పాస్‌పోర్ట్ ఇప్పించి దుబాయ్ వెళ్లడానికి రుణం ఇస్తారు.



కల్వరాల్ గ్రామ స్వరూపం

Weekend

...లో ప్రవాస భారతీయులు తమ ...స్తున్నారు. తాము సంపాదించిన ...అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నారు. ...శాలల అభివృద్ధి కోసం ఆర్థిక ...న్నారు. అలాగే విద్యార్థులు, ...కు చేయూతనందిస్తూ నిలుస్తున్నారు.



అదనపు గదులు నిర్మించారు



అంబారిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5 అదనపు గదుల నిర్మాణానికి ఆయన ఆర్థిక సహాయం చేశారు. అంతకుముందు ఒక గదిని సొంతంగా నిర్మించి ఇచ్చారు. గ్రామంలో అందరూ చదువుకుని బాగుండాలని ఆయన కోరుకుంటారు. గ్రామాభివృద్ధికి కూడా సహాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

– రఘు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, అంబారిపేట

...కి కొంత

...తమ సంపాదనలో కొంత పలు అభివృద్ధికి పనులకు..
...వృద్ధులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం
...ల్లాకు చెందిన పలువురు ఎన్‌ఆర్‌ఐలు

అనాథలకు అండగా..

దోమకొండ: దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన గునిగంటి ప్రభాకర్‌రావ్ అమెరికాలో ఉంటూ గ్రామానికి నేటికి తన సేవలను అందిస్తున్నారు. ఆయన అమెరికా దేశంలోని హ్యుస్టన్ నగరంలో కార్డియాలజిస్టుగా పనిచేస్తున్నారు. గ్రామానికి చెందిన గునిగంటి వెంకట్‌రావు–పద్మావతిలకు నలుగురు కుమారులు కాగా ప్రభాకర్‌రావు మొదటివాడు. 1975లో అమెరికా వెళ్లడానికి ఈసీఎస్ పరీక్ష రాసిన ప్రభాకర్‌రావు అనంతరం అమెరికా వెళ్లారు. నాటినుంచి నేటి వరకు అక్కడే కార్డియాలజిస్ట్‌గా మంచి పేరు సంపాదించారు. ఆయనకు భార్య జానకి, ముగ్గురు కూతుళ్లు ప్రతిమ, పల్లవి, ప్రీతి ఉన్నారు. పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపనతో ఆయన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 2004లో 5 అదనపు గదుల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలోని మైసమ్మ ఆలయాభివృద్ధికి సైతం సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన పేదలైన వారికి దాదాపు 20 మందికి నెలకు రూ. 500 నుంచి రూ.1000 వరకు 5 సంవత్సరాలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఆయన 1983లో స్థాపించిన ప్రతిమ ఆస్పత్రి నేటికి చాలా మంది పేదలకు వైద్యసేవలు అందిస్తోందని గ్రామస్తులు తెలిపారు.



అంబారిపేటలో ఎన్‌ఆర్‌ఐ ప్రభాకర్‌రావ్ ఆర్థిక సహాయంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల

అనాథ వృద్ధులకు సహాయం..



అంబారిపేటకు చెందిన ప్రభాకర్‌రావు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు. గ్రామానికి చెందిన 20 మంది అనాథ వృద్ధులకు నేటికి రూ. 500 నుంచి రూ.1000 వరకు పంపుతున్నారు. అదేవిధంగా గ్రామ శివారులో గల మైసమ్మ ఆలయ అభివృద్ధికి కూడా నిధులు ఇచ్చారు. అమెరికాలో ఉన్నా ఆయన గ్రామానికి వచ్చినపుడు అవసరమైన వారికి సహాయం చేస్తున్నారు.

–కుంట కిష్టయ్య, గ్రామస్తుడు

సేవా దృక్పథంతో..

బోధన్‌రూరల్(బోధన్): చిన్న వయస్సులోనే అగ్రదేశం అమెరికాలో స్టాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి ఉన్నతస్థాయికి ఎదిగినా సొంత ఊరికి తన వంతు సహాయం చేయాలని నిర్ణయించుకున్నాడు ఎన్‌ఆర్‌ఐ పల్నాటి పవన్ రాజా. బోధన్ పట్టణానికి చెందిన పల్నాటి నర్సారావు – విజయలక్ష్మి దంపతులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో పవన్ రాజా మొదటి కుమారుడు. ఒకటో తరగతి నుంచి బీటెక్ వరకు బోధన్‌లోనే విద్యాభ్యాసం పూర్తి చేశాడు. 2012లో ఏడాది పాటు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో శిక్షణను పొందాడు. 2013లో అమెరికా వెళ్లాడు. అక్కడ న్యూజెర్సీ నగరంలో తల్లిదండ్రుల సహకారంతో ఆప్యూలెంట్ సాఫ్ట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. పవన్‌రాజా ఏడాదిలో రెండు, మూడు నెలలు బోధన్‌కు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటాడు. తాను పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలనుకున్నాడు. దీంతో ప్రతియేటా బోధన్ మండలంలోని పలు గ్రామాల్లోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య సామగ్రి, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు కావాల్సిన సామగ్రి అందజేస్తున్నాడు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు చేయూతనందిస్తున్నాడు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. భవిష్యత్తులో తాను మరిన్ని కార్యక్రమాలు సేవ కార్యక్రమాలు చేపాడతానని చెబుతున్నాడు.



ఇటీవల బోధన్‌లో విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లను అందిస్తున్న ఎన్‌ఆర్‌ఐ(ఫైల్)

బోధన్‌పై ప్రేమతో..



పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలనుకున్నా. అందుకే బోధన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వృద్ధులకు తోచిన సహాయం చేస్తున్నాను. ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. భవిష్యత్తులో కార్యక్రమాలు నిర్వహిస్తా.

– పల్నాటి పవన్ రాజా, ఆప్యూలెంట్ సాఫ్ట్ సీఈవో, ఎన్‌ఆర్‌ఐ, బోధన్

అమ్మనాన్న ఫౌండేషన్

భిక్కనూరు: భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లికి చెందిన కొమ్ముల తిర్మల్‌రెడ్డి, సుజాతల కుమారులు అఖిలేష్‌రెడ్డి, కౌటిల్యారెడ్డి విదేశాల్లో స్థిరపడ్డారు. అఖిలేష్‌రెడ్డి కెనడాలో, కౌటిల్యారెడ్డి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు. అమ్మానాన్న ఫౌండేషన్ పేరిట మూడేళ్ల క్రితం తమ సొంత గ్రామమైన లక్ష్మీదేవునిపల్లిలో రూ. 2 లక్షల 50 వేలు వెచ్చించి నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. తదుపరి మరో రూ. 5 లక్షలు వెచ్చించి, అంతంపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నారు. అలాగే అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలను, స్టేషనరీని, బెంచీలను మూడేళ్లుగా అందజేస్తున్నారు. వీరి తండ్రి తిర్మల్‌రెడ్డి రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు.



అంతంపల్లిలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్న దృశ్యం

మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం



మేము ఇంత ఉన్నతస్థాయిలో ఎదగడానికి మా నాన్న తిర్మల్‌రెడ్డి, అమ్మ సుజాతలే కారణం. మా చదువు కోసం వారు పడిన కష్టాన్ని మేము కళ్లారా చూశాం. అందుకే అమ్మన్నాన ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. వారి పేరిట మండలంలోని అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రజలకు అవసరమైన నీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేస్తాం.

– కొమ్ముల అఖిలేష్‌రెడ్డి, కొమ్ముల కౌటిల్యారెడ్డి

గ్రామాభివృద్ధికి యువకుల కృషి

రామారెడ్డి(ఎల్లారెడ్డి): గల్ఫ్‌కు బతుకుదెరువు కోసం వెళ్లిన రామారెడ్డి మండలం ఇసన్నపల్లి యువకులు సొంత గ్రామాన్ని మరువలేదు. గ్రామానికి చెందిన లింగపురం నితిన్, ఎంబారి భాస్కర్, గొర్రెకాంతరావు, లింగపురం ప్రశాంత్, హరీశ్, లింగపురం శ్రీనివాస్ ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లారు. తాము సంపాదించే డబ్బులో కొంత గ్రామాభివృద్ధికి కేటాయించాలని నిర్ణయించుకున్నారు. గ్రామంలోని పాఠశాలకు రంగులు వేయించారు. అలాగే రూ. లక్షా 20 వేలు వెచ్చించి చదువుల సరస్వతిమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. అలాగే విగ్రహావిష్కరణ రోజు గ్రామస్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతలు హాజరయ్యారు.



ఇసన్నపల్లిలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎన్‌ఆర్‌ఐ యువకులు

గల్ఫ్‌లోనే అనుకున్నాం



ఉపాధి కోసం గల్ఫ్‌లో ఉంటాను. నలుగురు మిత్రులు నాతోనే ఉంటారు. కలిసి గ్రామానికి మేలు చేసే పని చేయాలని అనుకున్నాం. రూ. లక్షా 20 వేలతో సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తాం.

– ఎంబారి భాస్కర్, ఇసన్నపల్లి

పాఠశాల అభివృద్ధికి..



పాఠశాల సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయించాం. రంగులు కూడా వేయించారు. భవిష్యత్తులో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దటానికి మరింత కృషి చేస్తాం.

–సిద్దం శివ, ఇసన్నపల్లి

సేవ చేయడం మా బాధ్యత



ఇదే పాఠశాలలో చదువుకున్నాం. మా పాఠశాలను అభివృద్ధి చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సరస్వతి విగ్రహ ఏర్పాటు, రంగులు వేయించడమే కాదు. మరింత సహాయం చేస్తాం.

–లింగపురం శ్రీనివాస్, ఇసన్నపల్లి

సంస్కృతిని మరవని ప్రవాసులు



దుబాయ్‌లో నిజామాబాద్ జిల్లా వాసుల వినాయక నిమజ్జన వేడుకలు



కువైట్‌లో బతుకమ్మ సంబరాలు



కువైట్‌లోని ప్రవాసులు నిర్మించిన గుమ్మిర్యాల్‌లోని శ్రీకృష్ణ మందిరం



కువైట్‌లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

ఉపాధి కోసం విదేశాలకు వెళ్లినా మన సంస్కృతి, సంప్రదాయాలను మరువలేదు ప్రవాస భారతీయులు. మన పండుగలను ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రధాన పండుగలైన దసరా, దీపావళి, బతుకమ్మ, ఉగాది, వినాయక చవితి, రాఖీ పండుగలను నిర్వహించుకుంటున్నారు. అలాగే వ్రతాలు సైతం చేసుకుంటారు. మన సంప్రదాయాలన్నింటినీ పాటిస్తారు.

- విదేశాల్లోనూ మన పండుగల నిర్వహణ
- సంప్రదాయాలకు, సంస్కృతికి పెద్దపీట వేస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

మోర్తాడ్(బాల్కొండ): ఏ దేశ మేగినా ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా.. పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవం.. అని రాశారు ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు. ఈ గీతానికి ప్రతీకగా నిలుస్తున్నారు గల్ఫ్ దేశాలల్లోని మన ప్రవాసులు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూనే వాటి పరిరక్షణకు పాటుపడుతున్నారు. సౌదీ అరేబియా మినహా మిగతా గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మన కార్మికులు మన పండుగలను ఘనంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలుగువారి ప్రధాన పండుగలైన వినాయక చవితి, దసరా, దీపావళి, ఉగాది, వరలక్ష్మి వ్రతం, బతుకమ్మ, శ్రీకృష్ణ జన్మాష్టమి, సంక్రాంతి ఇలా ఎన్నో పండుగలను గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవారు ప్రతిఏటా నిర్వహిస్తున్నారు. తెలుగు పంచాంగం ఉన్న క్యాలెండర్‌లను గల్ఫ్‌కు తీసుకువెళ్లి పంచాంగం ప్రకారం అన్ని పండుగలను చేసుకుంటున్నారు. రాఖీ పౌర్ణమికి తమ అక్కా చెల్లెళ్లు పంపించిన రాఖీలను కట్టుకుని రాఖీ పండుగను నిర్వహిస్తున్నారు. దీపావళి రోజు లక్ష్మి పూజలను, వినాయక చవితి సందర్భంలో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కువైట్‌లో ప్రతియేటా బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ పండుగకు నిజామాబాద్ ఎంపీ కవితను ఆహ్వానించారు కువైట్‌లో మన వారు. అలాగే గోదావరి పుష్కరాల సమయంలో తాము స్వదేశానికి రాకపోయినా అక్కడి సముద్ర జలాలనే గోదావరి జలాలుగా భావించి పుష్కర స్నానాలను ఆచరించారు. అంతేకాక వన భోజనాల సమయంలో గల్ఫ్‌లోని పార్కులలో వన భోజన కార్యక్రమాలను నిర్వహించి సంస్కృతి, సాంప్రదాయాలకు జీవం పోస్తున్నారు మన కార్మికులు.

ధార్మిక సేవల్లో మనవారు

- ఉపాధి పొందుతూనే సొంత గడ్డపై మమకారంతో..
- గుమ్మిర్యాల్‌లో శ్రీకృష్ణ మందిరం నిర్మాణం
- తిమ్మాపూర్‌లో కల్యాణ మండపం
- కమ్మర్‌పల్లిలో శ్మశానవాటికకు ముఖద్వారం నిర్మించిన ఎన్‌ఆర్‌ఐలు



బహ్రెయిన్ వాసులు కట్టించిన తిమ్మాపూర్‌లోని కల్యాణమండపం

మోర్తాడ్(బాల్కొండ): ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన మన వారు సొంతగడ్డపై మమకారాన్ని పెంచుకున్నారు. తమవారికి సంపాదించి పెట్టడమే కాకుండా సొంత గ్రామాలకు ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకుని సేవా కార్యక్రమాలతో పాటు ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కువైట్‌లో కార్మికులుగా పనిచేస్తూనే శ్రీకృష్ణ సేవా సత్సంగ్‌ను అక్కడ స్థాపించారు. ధార్మిక కార్యక్రమాలను కువైట్‌లో నిర్వహిస్తూనే ఏర్గట్ల మండలంలోని గుమ్మిర్యాల్‌లో శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మించారు. ఈ మందిరం నిర్మాణం కోసం కువైట్‌లోని మనవారు రూ. 40 లక్షలను కూడబెట్టారు. తిమ్మాపూర్‌కు చెందిన అనేక మంది బహ్రెయిన్‌లోని వివిధ కంపెనీల్లో పని చేస్తున్నారు. వారు తమ గ్రామంలో కల్యాణ మండపాన్ని 2003–2004 మధ్య కాలంలో నిర్మించారు. అలాగే బహ్రెయిన్‌లోని మోర్తాడ్ వాసులు ఇక్కడి శ్రీ వేంకటేశ్వర్ మందిరానికి స్వాగత తోరణాన్ని నిర్మించారు. అలాగే దోహ ఖతర్‌లో సొంతంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న బషీరాబాద్ వాసులైన పోలీసు సాగర్ శ్రీశుక్రవారం మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి ఎంతో ఖర్చు చేశారు. అలాగే పోలీసు రాధాకిషన్ బషీరాబాద్‌లోని శ్రీవేంకటేశ్వర మందిరాన్ని అభివృద్ధి చేయడానికి సొంతంగా నిధులు వెచ్చించారు. పోలీసు రమేశ్ షిర్డీ సాయిబాబా ఆలయాన్ని నిర్మించడానికి ఎంతో ఖర్చు చేశారు. ఇది ఇలా ఉండగా ఇజ్రాయిల్‌లో పని చేస్తున్న కమ్మర్‌పల్లి వాసి గుగ్గిల్ల దేవరాజ్ సొంత ఖర్చుతో స్మశానవాటికకు తోరణాన్ని రాతితో నిర్మింప చేశారు. ఇలా తమ సంపాదన తమ కోసమే కాకుండా పరోపకారానికి కూడా వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఊరికి ఉపకారం..

చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐ కృషి



చంద్రకాంత్ గుప్తా, అడ్లూర్‌ఎల్లారెడ్డి, ఎన్‌ఆర్‌ఐ



సదాశివనగర్(ఎల్లారెడ్డి): చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో తాను సంపాదించిన డబ్బులో కొంత పుట్టిన ఊరుకు, చదువుకున్న పాఠశాలకు ఖర్చు చేయాలనే ఉద్దేశంతో కృషి చేస్తున్నాడు సదాశివనగర్ మండలం అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన బొనగిరి చంద్రాకాంత్ గుప్తా. ఆయన ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివాడు. ఇంటర్ ప్రైవేటు కళాశాలలో అభ్యసించాడు. డిగ్రీని ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేశాడు. ఉన్నత చదువులు చదివి ప్రస్తుతం అబుదాబిలోని ఇంతియాజ్ వెయిర్ వేజ్‌లో వెయిర్ క్రాఫ్ట్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతి మాత విగ్రహాన్ని, విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు, బోర్డులు, కంప్యూటర్‌లు కొనుగోలు చేశారు. అలాగే ప్రతి సంవత్సరం 5వ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 1000, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థికి రూ. 500 ప్రోత్సాహకం అందిస్తున్నారు. తమ కుమారుడి కృషితో పాఠశాలను అంచెలంచెలుగా అభివృద్ధి చేయిస్తానని చంద్రాకాంత్ గుప్తా తండ్రి బొనగిరి రాజేశ్వర్ తెలిపారు.

ఎన్‌ఆర్‌ఐ టాక్

మందిరానికి స్వాగత తోరణం కట్టించాం



మోర్తాడ్(బాల్కొండ): మోర్తాడ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి స్వాగత తోరణాన్ని బెహరాన్‌లో ఉన్న మోర్తాడ్ కార్మికులందరం కలిసి చాలా ఏళ్ల కింద కట్టించాం. మేము సంపాదించుకున్నదానిలో కొంత దైవ కార్యక్రమానికి వినియోగించడం ఎంతో సంతోషంగా ఉంది. మమ్మల్ని చూసి ఎంతో మంది వారి స్వగ్రామాల్లోనూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

– నాగభూషణం, బహ్రెయిన్(మోర్తాడ్ వాసి)

కల్యాణ మండపం నిర్మించాం



మోర్తాడ్: తిమ్మాపూర్‌లో శ్రీవేంకటేశ్వర మందిరం పక్కన కల్యాణ మండపాన్ని బహ్రెయిన్‌లోని తిమ్మాపూర్ వాసులం కలిసి నిర్మింపజేశాం. బహ్రెయిన్‌లో మా గ్రామానికి చెందినవారు ఎందరో ఉన్నారు. సొంత ఊరుకు ఏదో ఒకటి చేయాలని ఆలోచించాం. గ్రామంలో కల్యాణ మండపం నిర్మించడం వలన వివాహాలకు, ఇతర శుభ కార్యాలకు ఎంతో సౌకర్యం ఉంటుందని భావించారు. అందుకే 12 ఏళ్ల కింద కల్యాణ మండపాన్ని నిర్మించాం.

– ఊట్నూర్ రామ్మోహన్, బహ్రెయిన్(తిమ్మాపూర్ వాసి)

శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మించాం



మోర్తాడ్: కువైట్‌లోని తెలుగు వారిమి శ్రీకృష్ణ చైతన్య సేవా సమితిని స్థాపించాం. ఈ సమితిలోని సభ్యులందరం ప్రతి నెలా విరాళాలు పోగు చేసి గుమ్మిర్యాల్ శివార్లలో రూ. 40లక్షలతో శ్రీకృష్ణ మందిరాన్ని నిర్మించాం. ప్రతి సంవత్సరం ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఆలయాన్ని కువైట్‌లోని తెలుగువారిమి కలిసి నిర్మించినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

–ఆనందం గంగేశ్వర్, కువైట్(ఏర్గట్ల వాసి)

రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యం



ఆలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న నాయకులు



సదస్సులో పాల్గొన్న రైతులు

- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులం వచ్చాం
- సమస్యలకు పరిష్కార మార్గాలు చూపడానికే రైతు సదస్సు
- శాసన సభ మాజీ స్పీకర్ కేఆర్ సురేశ్‌రెడ్డి

ఆర్మూర్: తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడానికి సాగునీరు అందించడంతో పాటు వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పించడానికి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వారసులుగా వచ్చామని శాసన సభ మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం ఆలూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పసుపు, ఎర్రజొన్న రైతుల సదస్సును శనివారం నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు కేప్టెన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సదస్సులో సురేష్‌రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు నందిపేట మండలం బజార్‌కొత్తూర్‌కు చెందిన రైతులు గోపు ముత్యం, నూత్‌పల్లి గంగారెడ్డి, జగిత్యాల జిల్లా రాయికల్ జెడ్పీటీసీ సభ్యురాలు మాధవి, ఆలూర్ మణిదీప్‌రెడ్డి, బార్ల గణపతి మాట్లాడుతూ తమ కష్టాలను వివరించారు. పెట్టుబడి వ్యయం పెరగడం, పండిన పంటకు మద్దతు ధర లభించకపోవడంతో పసుపు, ఎర్రజొన్నలు పండించే రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అనంతరం సదస్సుకు హాజరైన ముఖ్య నాయకులు మాట్లాడారు. అందులో భాగంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ గోదావరి జలాలను సాగునీటికి మళ్లించడానికి 1996 నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. దివంగత సీఎం వైఎస్సార్ హయాంలో చేపట్టిన జలయజ్ఞంలో భాగంగా నిర్మించిన గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలమైందన్నారు. పసుపునకు ప్రత్యేక బోర్డు విషయంలో ఎంపీ కవిత పసుపు రైతులను మభ్య పెడుతోందని, పసుపు రైతులకు కావాల్సింది పసుపు పార్కు కాదు పసుపు బోర్డు అని – శాసనసభ ప్రతిపక్ష నేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఎమ్మెల్సీ ఆకుల లలిత, మాజీ ఎమ్మెల్యేలు జుక్కల్ గంగారాం, కొమిరెడ్డి రాములు, మాజీ విప్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ నాయకుడు రాజారాం యాదవ్, మహేష్ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరెడ్డి తదితరులు మాట్లాడారు. డీసీసీ అధ్యక్షుడు తాహర్‌బిన్ హందాన్, కాంగ్రెస్ టీపీసీసీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్, కిసాన్ కేత్ రాష్ట్ర కోచైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఆర్మూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగామోహన్ చక్రు, నర్మె నవీన్, మండల పార్టీ అధ్యక్షుడు జీవన్, నాయకులు గడుగు గంగాధర్, ప్రేమలత అగర్వాల్, ఈగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల చేతుల్లో మోసపోతున్నాం

ఆర్మూర్: ఎకరానికి రూ.లక్ష 20 వేల వరకు పెట్టుబడి పెట్టి తొమ్మిది నెలల పాటు వ్యయ ప్రయాసలకోర్చి పసుపు పండించి అమ్ముకోవడానికి వెళ్తే మధ్య దళారుల చేతుల్లో మోసపోతున్నామని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్మూర్ మండలం ఆలూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పసుపు, ఎర్రజొన్న రైతుల సదస్సుకు శనివారం హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసన సభ ప్రతిపక్ష నేత జీవన్‌రెడ్డి, శాసన సభ మాజీ స్పీకర్ కేఆర్ సురేష్‌రెడ్డి, శాసన మండలి ప్రతిపక్ష నేత షబ్బీర్ అలీ, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి సభా స్థలికి సమీపంలో రైతులు పండిస్తున్న పసుపు, ఎర్రజొన్న పంటలను పరిశీలించారు. మహిళ రైతులు ఒన్నాజి స్రవంతి, బార్ల రజిత, మంతని చంద్రకళ, కల్లె బోజవ్వ కాంగ్రెస్ నాయకులతో తమ సమస్యలను వివరించారు. పసుపు క్వింటాలుకు 12 వేల రూపాయల నుంచి 15 వేల రూపాయల మధ్య మద్దతు ధర వస్తేనే తాము లాభపడతామని వివరించారు.



పసుపు పంట పరిశీలిస్తున్న నాయకులు

జయశంకర్ ఆశయాలను సాధించాలి

- ఎంపీ కవిత

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సాధించాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. శనివారం డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. జయశంకర్ విగ్రహంతో పాటు, అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. టీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొరట్‌పల్లి గ్రామస్తుల పాత్ర మరవలేనిదన్నారు. ఉద్యమంలో ముందుకున్న కొరట్‌పల్లి గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు. మిషన్ కాకతీయ ద్వారా గ్రామంలోని 3 చెరువులకు రూ.కోటి 30 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. వచ్చే సంవత్సరం కొరట్‌పల్లిలో ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు ఎంపీ ల్యాడ్స్ నిధులను మంజూరు చేస్తున్నట్లు కవిత ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. మంచిప్ప రిజర్వాయర్ ద్వారా రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల రైతులకు పైపుల ద్వారా సాగు నీరందిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో కొరట్‌పల్లి గ్రామస్తులు ముందున్నారని అన్నారు. అనంతరం ఎంపీ కవిత తో పాటు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను వీడీసీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ ముజిబుద్దీన్, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు దాదన్నగారి విఠల్‌రావు, కార్యదర్శి ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్‌రావు, ఎంపీపీ లు దాసరి ఇందిర, అప్పాల రాజన్న, జెడ్పీటీసీ సభ్యురాలు అయిత సుజ, ఒలింపిక్ సంఘం మాజీ అధ్యక్షుడు గడిల రాములు, సర్పంచ్ చెమ్మటి బాగిర్థ, మండల పార్టీ అధ్యక్షులు శక్కరికొండ కృష్ణ, నట్ట బోజన్న, హన్మంత్‌రెడ్డి, కలగర శ్రీనివాస్‌రావు, జీనియస్ నారాయణరెడ్డి, ఒడ్డెం నర్సయ్య, దాసరి లక్ష్మీనర్సయ్య, నీరడి పద్మారావు, గంగరత్నం పాల్గొన్నారు.



జయశంకర్‌సార్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఆధునిక రచనలు చేయాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ తిరుమలరావు

నిజామాబాద్‌కల్చరల్(నిజామాబాద్ అర్బన్): సామాజిక తెలంగాణ కోసం కవులు, రచయితలు ఆధునిక పద్ధతిలో కవితలు, రచనలు చేయాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు అన్నారు. శనివారం తెలంగాణ భాషా–సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కపిల హోటల్‌లో జరిగిన ప్రపంచ తెలుగుమహాసభలు–ఒక విశ్లేషణ– చర్చాగోష్ఠి నిర్వహించారు. ప్రముఖ కవి సిహెచ్ మధు అధ్యక్షతన జరిగిన ఈ చర్చాగోష్టిలో జయదీర్ తిరుమలరావు మాట్లాడారు. కరపత్రాలు, పోస్టర్ల రూపంలో ప్రజలకు చేరువకావాలని ఆయన పేర్కొన్నారు.ఇటీవల హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రపంచ తెలుగుమహాసభల్లో తెలంగాణ కోసం ప్రాణ్యాలు త్యాగం చేసిన తెలంగాణ అమరులను స్మరించకపోవడం బాధకరమన్నారు. ప్రముఖ రచయిత అందెశ్రీ మాట్లాడుతూ ప్రపంచ తెలుగుమహాసభల్లో తెలంగాణ ఆస్తిత్వాన్ని, తెలంగాణ సంస్కృతిని విస్మరించారన్నారు. విమలక్క తెలంగాణ పాటలను ఆలపించారు. చర్చాగోష్టిలో పలు తీర్మానాలు చేశారు. జూకంటి జగన్నాథం, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, నైనాల గోవర్ధన్, కాలువ మల్లయ్య, తుర్లపాటి లక్ష్మీ, శంకర్‌లు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశంలో తెలంగాణ భాషా–సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు పంచరెడ్డి లక్ష్మణ్, దండి వెంకట్, ఎం. సాయరెడ్డి, డి. నరహరితోపాటు మేధావులు, రచయితలు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకోం

బాన్సువాడ టౌన్(బాన్సువాడ): ముదిరాజ్ కులస్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఏ పార్టీకైనా బుద్ధి చెబుతామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు బట్టు విఠల్ అన్నారు. శనివారం సంగోజిపేట్‌లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణకు ఆయన హాజరయ్యారు. అంతకు ముందు హన్మజిపేట్, కోనాపూర్, గౌరారం, సంగోజిపేట్‌లో ముదిరాజ్ కులస్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో అత్యధిక జనాభ కల ముదిరాజ్‌ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా రఘురామయ్య, సర్పంచ్ సాయిలు, గ్రామ కమిటి అధ్యక్షులు నాగభూషణం, సాయిలు, దత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ముదిరాజ్ కులస్తులు

ముగిసిన త్రీఆర్స్ కమిటీ పర్యటన

సుభాష్‌నగర్(నిజామాబాద్ అర్బన్): పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో త్రీఆర్స్ అమలు తీరుపై కమిటీ సభ్యుల రెండ్రోజుల పర్యటన శనివారంతో ముగిసింది. లిజనింగ్, రైటింగ్, రీడింగ్ అనే అంశాల ప్రాతిపదికన జిల్లాలోని 14 మండలాల్లోగల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీల్లో 7 బృందాలు తనిఖీ నిర్వహించాయి. అనంతరం జిల్లాకేంద్రంలో డీఈఓ నాంపల్లి రాజేష్‌తో కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు.

మన కామారెడ్డి
సాక్షి కామారెడ్డి
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



ఎంసీఏ
ప్రియా ఏసియన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15
2 కంట్రీస్
దర్శన్ (కామారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

ఇసుకపై గరం..గరం

- అక్రమ రవాణ విషయంలో వాగ్వాదం
- సముదాయించిన అధికారులు

దోమకొండ: దోమకొండ, బీబీపేట ఉమ్మడి మండలాల సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. బీబీపేట మండలంలోని కూడవెళ్లి వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని ఈ విషయంలో రేవిన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు ఆరోపించగా అధికార టీఆర్ఎస్ సభ్యులు ప్రతి వాదనకు దిగడంతో గందరగోల పరిస్థితి నెలకొంది. సమావేశం ఎంపీపీ గంగు బాలరాజవ్వ అధ్యక్షతన జరిగింది.

'డబుల్' పేరుతో అమ్ముకుంటున్నారు..

బీబీపేట ఎంపీటీసీ సభ్యుడు భూమాగౌడ్, అంబారిపేట ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డిలు ఇసుక విషయంలో అధికారులను నిలదీశారు. తుజాల్‌పూర్ గ్రామ శివారులోని కూడవెళ్లి వాగు నుంచి ఇసుకనుఅక్రమంగా తరలిస్తున్నారని డబుల్ బెడ్‌రూం పేరుతో అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. దీంతో మార్కెట్ కమిటీ వైఎస్ చైర్మన్ కుంచాల శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ నర్సారెడ్డి, సర్పంచ్‌లు వెంకట్‌గౌడ్, గాడిలింగం తదితరులు అడ్డుతగిలారు. ఈవిషయంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం నెలకొనగా ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ మధుసూధన్‌రావ్‌లు జోక్యం చేసుకుని వారిని సముదాయించారు. కాగా దోమకొండ, బీబీపేట బస్టాండ్‌లో సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని తీర్మాణించారు. గ్రామాల్లో గతంలో మరుగుదొడ్ల నిర్మాణాలకు రూ.900 చొప్పున లబ్ధిదారులు ఇచ్చారని వాటిని తిరిగి ఇవ్వాలని మల్కాపూర్ సర్పంచ్ శంకర్‌గౌడ్, యడారం సర్పంచ్ వెంకటేష్‌లు కోరారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ కార్పోరేషన్ రుణాల లబ్ధిదారుల వివరాలను సర్పంచ్‌లకు తెలియజేయాలని సర్పంచ్‌లు కుంట గంగవ్వ, లోపల్లి లతలు కోరారు. దోమకొండ నుంచి బీబీపేట మీదుగా తుజాల్‌పూర్ నుంచి జిల్లా సరిహద్దు రాంపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటాలని తీర్మాణించారు. సమావేశంలో ఎంపీపీతో పాటు జడ్పీటీసీ మధుసూధన్‌రావ్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కుంచాల శేఖర్, విండో చైర్మన్ నర్సారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్, తహశీల్దార్‌లు సాయిభుజంగ్‌రావ్, బాబా షరీపుద్దీన్, ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలత, వైద్యులు సంజీవ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్‌లు, అధికారులున్నారు.



సర్వసభ్య సమావేశంలో సభ్యుల మధ్య వాగ్వాదం

గ్రామాభివృద్ధికి కృషిచేయాలి



రాజంపేట: మండలలలోని ఆర్గొండలో శనివారం గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సర్పంచ్ సట్టిగల రవి మాట్లాడారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య పలు అంశాలపై చర్చించడం జరిగింది. ఇంటింటికీ ప్రతిఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. అలాగే గ్రామంలో కొనసాగుతున్న సీసీరోడ్ల పనుల నిర్మాణంలో నాణ్యతను పాటించాలన్నారు. కార్యదర్శి గంగాధర్ వార్షిక నివేధిక చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ ఎర్ర వెంకట్‌రెడ్డి, వార్డుమెంబర్లు ఏదుల్, మమత, గ్రామప్రజలు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి

రాజంపేట: నేడు గజ్వేల్‌లో జరుగబోయే అయుత ధర్మదీక్షకు ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగి విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండల అధ్యక్షుడు పటేల్ అనిల్ అన్నారు. శనివారం మండలంలోని ఎంఆర్సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక సీపీఎస్ ఉద్యోగి ఈ సభకు తరలిరావాలని సూచించారు. పాతపెన్షన్ విధానం అమలు చేసేంత వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విజయవర్ధన్, గిరి, కమలాకర్, ఎల్లయ్య, కిరణ్‌స్వామి, శ్యాం, శ్రీను, రాజేందర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

కామారెడ్డి టౌన్: పట్టణంలోని ఎస్సీ ప్రభుత్వ సంక్షేమ హస్టల్‌లోని విద్యార్థులకు కామారెడ్డి ఆర్యమిత్ర మహిళా బృందం ఆధ్వర్యంలో ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. మహిళా బృందం సభ్యులు జైమని, శ్రీదేవి, విజయలక్ష్మి, లత, జయప్రద, ప్రణీత, స్వప్న, సుబ్బలక్ష్మి, మమత, వార్డెన్ నాగరాజు విద్యార్థులున్నారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



కాచాపూర్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



బీబీపేటలో రమాదేవిని సన్మానిస్తున్న ప్రతినిధులు

మున్సిపల్ యాప్‌పై అవగాహన



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ఉపయోగపడే కామారెడ్డి మున్సిపాలిటీ బడ్డీ యాప్ ను ప్రజలు ఉపయోగించి సేవలు పొందాలని మున్సిపల్ టీపీబీఓ ఎ.రాజేశ్ అన్నారు. కామారెడ్డి ఆర్‌కే డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం కామారెడ్డి సిటిజన్ బడ్డీ యాప్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బడ్డీలో కామారెడ్డి మున్సిపల్‌కు సంబంధించిన ఆస్తిపన్ను, ఉద్యోగుల వివరాలు, ఫిర్యాదులు, ఇతరాత్ర అన్ని సేవలు ఇంటి నుంచే పొందవచ్చని పేర్కొన్నారు. సిస్టం మేనేజర్ సుభాష్ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై జవాబు దారీతనం ఉంటుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్, కళాశాల ప్రతినిధులు సైదయ్య, గంగాధర్, భూమేశ్, రవి, ప్రభాకర్, శ్రీధర్, నాగరాజు, మల్లేశ్, లింగం,అనిల్ పాల్గొన్నారు.

బెంచీల వితరణ

కామారెడ్డి టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రైమరి స్కూల్‌కు ఉచితంగా బెంచీలలను వితరణ చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బాలకిషన్, జైపాల్‌రెడ్డిలు తెలిపారు. ప్రతినిధులు కాశీనాథం, మధుకర్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

బీడీ కార్మికులను ఆదుకోవాలి

కామారెడ్డి టౌన్: బీడీ పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీడీ సిగార్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ముట్టడించారు. కార్యాలయం ఎదుట బైటాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధిరాములు మాట్లాడుతూ 2014తర్వాత పీఎఫ్ వచ్చిన వారికి, 50ఏళ్ల వయస్సు దాటికి వారికి జీవనభృతి ఇవ్వడం లేదన్నారు. ఆర్డీవో శ్రీనుకు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగారపు ఎల్లయ్య, నాయకులు నాగభూషణం, రాజు, పురుషోత్తం, జగదీష్, రమేశ్, దుర్గయ్య, శ్రీనివాస్, తదితరులున్నారు.

'చలోకామారెడ్డి' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్: ఆటో, ట్రాలీ డ్రైవర్స్‌ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న చలో కామారెడ్డి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్ధిరాములు తెలిపారు. కార్యక్రమ వాల్ పోస్టర్లను శనివారం నిజాంసాగర్ చౌరస్తా ఆటో స్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈనెల 8న కామారెడ్డిలో ఆర్డీవో కార్యాలయం నుంచి కలెక్టరెట్ కార్యాలయం వరకు ఆటోలతో భారీ ర్యాలీ ఉంటుందని జిల్లాలోని ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగులు, కార్యదర్శి నర్సింలు, శేఖర్ తదితరులున్నారు.

Zone Guide

మహిళా సంఘాలకు రుణాల అందజేత



బీబీపేట: మండల కేంద్రంలోని గల ఆంధ్రా బ్యాంకు పరిధిలో ఉన్న 13 మహిళా సంఘాలకు రూ.49లక్షల పీఎం ముద్ర యోజన పథకం క్రింద ఆరుగురికి కలిపి రూ.5లక్షలు మొత్తం రూ.54లక్షలను శనివారం ఆంధ్రాబ్యాంకు మేనేజర్ రాజారత్నం అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన క్రింద 18–40 మధ్య ఉన్న వ్యక్తులు నెలవారి స్కీం ద్వారా 60ఏళ్ల తర్వాత అద్భుతమైన పెన్షన్ అందుకోవచ్చన్నారు. ఒక్కొక్కరు రూ.25లక్షల వరకు ఋణం పొందే సదుపాయం ఉందని ఆసక్తి ఉన్న వారు బ్రాంచ్ మేనేజర్‌ని సంప్రదించాలని సూచించారు.

రెడ్డిగర్జనను విజయవంతం చేయాలి



రాజంపేట: ఫిబ్రవరి 11న వరంగల్‌లో జరుగబోయే రెడ్డి గర్జనను ప్రతి రెడ్డి విజయవంతం చేయాలని రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి అన్నారు. శనివారం పొందూర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం మండలస్థాయి సమావేశంలో మాట్లాడారు. మండల అధ్యక్షులు బాణాల మల్లారెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జూకంటి మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగారెడ్డి, నిమ్మల రాజిరెడ్డి, నోముల భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

కామారెడ్డి టౌన్: భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవా లని ఏఐటీయూసీ, తెలంగాణ ఐక్య బిల్డింగ్ ఆదర్ కన్సట్రక్షన్ వర్కర్స్ యూ నియన్ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తిరుపతి, కార్యదర్శి రాజలింగం మాట్లాడుతూ 2016 మార్చి నుంచి కార్డుల జారీ ప్రక్రియ ఆగిపోయిందన్నారు. జేసీ సత్తయ్యకు వినతిప్రతం అందజేశారు. నాయకులు రాజు, రమేశ్, స్వామి, గణేశ్ ఉన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

మాచారెడ్డి: కారేగావ్ గ్రామశివారులో బారి పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సాయిలు మృతికి కారకులైన వారిని శిక్షించాలని మాచారెడ్డి మండల వీఆర్ఏల సంఘం మా చారెడ్డి డిప్యూటీ తహసిల్దార్ శ్యామలకు వినతిపత్రం అందజేశారు.

ఇంటర్వ్యూ

రవికుమార్
ఆర్, రాజంపేట
అంశం : భూ రికార్డుల ప్రక్షాళన



రాజంపేట:

- ● భూ రికార్డుల ప్రక్షాళన మండలంలో ఎంత వరకు పూర్తయింది.
- ■ భూ ప్రక్షాళన మండలంలోని 8 గ్రామపంచాయితీలలో 92 శాతం పూర్తి చేశాం.
- ● ప్రస్తుతం దరఖాస్తులు ఏమైనా పెండింగ్‌లో ఉన్నాయి.?
- ■ భూ రికార్డుల ప్రక్షాళలనలో మొత్తం 23,9992 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిపైనే పనులు కొనసాగిస్తున్నాం.
- ● కొత్త పట్టా పాస్‌బుక్‌లు మండలంలో ఎప్పుడిస్తారు?
- ■ ప్రభుత్వం ఆదేశాల మేరకు జనవరి 26నుంచి కొత్తపాస్‌బుక్ మంజూరు చేస్తాం.
- ● ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా?
- ■ ప్రజలకు ఆఫీసు సమయంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటున్నాం. భూ ప్రక్షాళనలో అధిక గంటలు పనిని కొనసాగిస్తున్నాం.

'భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..'



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచోఁ బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెం డవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్ఠా సమో త్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యో గవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం

సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్ఠా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం

నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషితుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. పొత్తంబై కడునేర్పుతో.........స్త్రీలొంక రామేశ్వరా!

పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సం విత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వా యత్తంబైన కృపాణమై యరుల నాహరించు మిత్రుండు, ప్రో ఛ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వాధీనమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!

ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్లల్లవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!

ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీ వన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**

రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు 'శ్రీకాళహస్తి మహాత్మ్యం'. రాయల ఆస్థానంలో ఉండి కూడా 'రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం' అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**

అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(మూలం: భర్తృహరి – సంస్కృతం)

ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన 'రాఘవ యాదవ పాండవీయం'ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన 'సుభాషిత త్రిశతి'ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**

రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం

కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందినవారు. ఈయన 'భక్త రామదాసు'గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**

రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం

కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహా, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. 'ధర్మపురి రామాయణం' అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.



5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**

రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం

గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన 'కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోద్యానం' అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. 'అవధాని శశాంక, ఆశుక వితా కేసరి' అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**

రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం

నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన 'శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం' అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. 'శతక మధురిమ' పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస
2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు
4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి
6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం
8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1.

భండన	భీముఁడా	ర్తాజన	బాంధవుఁ
U I I	U I U	I I I	U I I
డుజ్వల	బాణతూ	ణకో	
U I I	U I U	I U	

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2.

ఊరూరం	జనులె	ల్ల భిక్ష	మిడరో
U U U	I I U	I U I	I I U
యుండంగ	హల్లల్ల	వో	
U U I	U U I	U	

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

Model Questions

BANK
POs, Clerks
Banking Awareness Special

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
   a) 1999 b) 1995
   c) 1991 d) 1987
   e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
   a) New Delhi, India
   b) Beijing, China
   c) Manila, Philippines
   d) Tokyo, Japan
   e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
   a) New Delhi
   b) Chennai c) Hyderabad
   d) Mumbai
   e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
   a) Rajnish Kumar
   b) Uday Kotak
   c) Shikha Sharma
   d) Chanda Kochha
   e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
   a) Central Govt.
   b) Company law Board
   c) High Court
   d) Supreme Court
   e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
   a) NABARD
   b) SEBI c) RBI
   d) Finance Ministry
   e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
   a) Securitization
   b) Factoring c) Forfaiting
   d) Bancassurance
   e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
   a) Limited Liability Partnership
   b) Private Ltd Co.
   c) Proprietorship firm
   d) JHF cannot join as a partner in a firm
   e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
   a) 3 years b) 4 years
   c) 5 years d) 6 years
   e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
    a) Asset Liability Maintenance
    b) Asset Liability Management
    c) Asset Liability Manipulation
    d) Asset Liability Maximization
    e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
    a) Mother b) Legal guardian
    c) Father d) Eldest brother
    e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
    a) CIBIL b) CRISIL
    c) ICRA d) ONICRA
    e) None of the above
13. Bank's Lien is:
    a) General lien b) Particular lien
    c) Contingent lien
    d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
    a) General Insurance Business (Nationalizations) Act, 1972
    b) Insurance Act, 1938
    c) Insurance Amendment Act, 2002
    d) IRDA Act, 1999
    e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
    a) ICICI Bank
    b) Vijaya bank
    c) Central bank
    d) Canara bank
    e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
    a) Subscriber b) State
    c) System d) Source
    e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
    a) 15 days b) 20 days
    c) 30 days d) 45 days
    e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
    a) 1956 b) 1968
    c) 1949 d) 1962
    e) 1971
19. What is the full form of 'MAT'?
    a) Maximum Alternate Tax
    b) Minimum Alternate Tax
    c) Maximum Alternate Time
    d) Minimum Alternate Time
    e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
    a) RBI b) NABARD
    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	



నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




విలియం గ్రే వాల్టర్


రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

Snowfall

'ఎంపీటీసీ' బరిలో నలుగురు

మద్నూర్(జుక్కల్): మద్నూర్ ఎంపీటీసీ–2 స్థానానికి నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి నాగరాజు తెలిపారు. శనివారం నాటికి నామినేషన్ ఉపసంహరణ ఉండగా నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఆయన చెప్పారు. ఎంపీటీసీ స్థానానికి గోపాల్ పాంచాల్ హస్తం గుర్తు, బాలాజీ కారు గుర్తు, రాములు కమలం గుర్తు, విఠల్ బీరువా గుర్తులు కేటాయించామన్నారు. కాగా మద్నూర్ ఎంపీటీసీ–2 సంజయ్ తన పదవికి రాజీనామా చేయగా ప్రభుత్వం ఈనెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జెండాను ఆవిష్కరించిన పీసీసీ చీఫ్



పద్మాజివాడిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సదాశివనగర్(ఎల్లారెడ్డి): పద్మాజివాడి చౌరస్తా వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆర్మూర్‌కు వెళ్తూ మార్గమధ్యంలో పద్మాజివాడి చౌరస్తా వద్ద కాసేపు ఆగి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుయాష్కీగౌడ్, నల్లమడుగు సురేందర్, సుభాష్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, నాగాగౌడ్, నాయిని సాయిరెడ్డి, డాక్టర్ వెంకట్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ-ఆటో వచ్చేసింది..



కామారెడ్డి అర్బన్: ఎలాంటి కాలుష్యం లేని ఎలక్ట్రానిక్ ఆటో రిక్షా రావడంతో కామారెడ్డి పట్టణానికి రావడంతో ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఆసక్తిగా పరిశీలించారు. దేవునిపల్లి ఎస్‌బీఐ వద్ద ఈ–ఆటో రిక్షా పంపిణీదారు పరిశీలనకై పెట్టారు. ఐదుగురు ప్రయాణించడానికి అనువుగా ఉంది. రూ.లక్ష 55వేల విలువ చేసే ఈ–ఆటో రిక్షా రుణం కూడా లభించనుంది. 5గంటలు ఛార్జింగ్ పెడితే 100కి.మీ నడుస్తుందన్నారు.

కొడుకులు సల్లంగుండాలని..



పూజలు చేస్తున్న తల్లులు

నిజాంసాగర్(జుక్కల్): మకర సంక్రాంతి, మాఘమ అమావాస్య ఒకేసారి రావడంతో కొడుకులకు కీడు వస్తుందన్న వింత పుకార్ల కారణంగా మహిళలు ప్రత్యేకపూజలు నిర్వహించారు. శనివారం నిజాంసాగర్, బాన్సువాడ, పిట్లం, మద్నూర్, జుక్కల్, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, లింగంపేట, గాంధారి పక్కన ఉన్న సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని మండలాల్లో ఈ పుకార్లు వినిపించడంతో తల్లులు తమ బిడ్డల క్షేమం కోసం హనుమాన్ ఆలయంలో కొబ్బరికాయలు కొట్టారు. ఇవి కేవలం పుకార్లే అయినప్పటికీ అందరితోపాటు మేం అంటూ మహిళలు ఆలయాల బాటపట్టారు.



ఎల్లంపేట పంచాయతీ ఎదుట వృద్ధుల ఆందోళన

విల పింఛన్..

వృద్ధాప్యంలో ఆరోగ్యసమస్యలతో కొట్టుమిట్టాడుతూ మందూమాకులకు ఆ పింఛన్ డబ్బులే ఆధారం..నెల పింఛన్ కోసం వేయికళ్లతో ఎదురుచూసేవృద్ధులు. వారి కళ్లల్లో కారం కొట్టినట్లు మూన్నెళ్లుగా పింఛన్ ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారు. ఎండలో నిలబడి నిలబడి సొమ్మసిల్లి పడిపోయినా అధికారులకు కనికరం ఉండట్లేదు.

- కనికరం లేని అధికారగణం..
- తిప్పలు పడుతున్న వృద్ధులు
- ఎల్లంపేటలో ఆందోళన

మాచారెడ్డి : గత మూడు నెలలుగా పింఛన్లు వస్తలేవని డిమాండ్ చేస్తు మండలంలోని ఎల్లంపేటలో సోమవారం పింఛన్‌దారులు ఆందోళనకు దిగారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించిన పింఛన్‌దారులు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించారు. నవంబర్ నుంచి ఈనెల వరకు పింఛన్లు ఇవ్వలేరని పలువురు పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ రానివారిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఉన్నారు. మూడు నెలలుగా పింఛన్‌రాకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు పింఛన్లు పంపిణీ చేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

పింఛన్లు ఇస్తలేరు..



మూడు నెలల నుంచి పింఛన్లు ఇస్తలేరు. దీంతో చేతిలో డబ్బుల్లేక నానా తిప్పలు పడుతున్నం, రోజు గ్రామపంచాయతీ దగ్గరికి తిరిగి తిరిగి కాళ్లు గుంజుతున్నాయి. ఎప్పుడు వచ్చినా పింఛన్లిస్తలేరని చెబుతుండ్రు.
– సూర రాజయ్య, ఎల్లంపేట

మందులకు పైసల్లేవు..



నెలనెలకు వచ్చే పింఛన్ మూడు నెలల సంది రాక బీపీ మందులకు పైసలు ఎల్లతలేవు. రోజు ఆఫీసు కాడికి తిరుగుకుంట పోతున్నం. అయినా పింఛన్ ఇచ్చెటోళ్లు అస్తలేదురు. పింఛన్ రాక మందులకు పైసలు లేక కష్టకాలం వచ్చింది.
– కుంచం రామవ్వ, అభయహస్తం పింఛన్‌దారు, ఎల్లంపేట

జిల్లావ్యాప్తంగా ఆందోళన చేస్తాం



మూడు నెలలుగా పింఛన్లు రాక పింఛన్ దారులైన వృద్ధులు, వితంతువులు, చెవిటి, మూగ, దివ్యాంగులు నానాఅగచాట్లకు గురవుతున్నారు. జిల్లాకు రూ.48 కోట్లు అవసరం కాగా కేవలం రూ.20 కోట్లు మాత్రమే విడుదల చేయడం విడ్డూరం. రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికి పింఛన్లు ఇస్తున్నామనడం గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. జిల్లా వ్యాప్తంగా నిరసనలు తీవ్రంచేస్తాం.– కట్ల భూమన్న, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యదర్శి

సేవచేసే గుణం అందరిలో ఉండాలి

కలెక్టర్ సత్యనారాయణ
- మద్నూర్ ఆస్పత్రిలో హెల్ప్‌డెస్క్ ప్రారంభం
- సేవ చేసేందుకు ముందుకొచ్చిన 16మంది రిటైర్డ్ ఉద్యోగులు

మద్నూర్(జుక్కల్): ప్రజలకు సేవ చేసే గుణం ప్రతి ఒక్కరిలో స్వచ్ఛందంగా రావాలని జిల్లా కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిలో సేవ చేయడానికి ముందుకు వచ్చిన 16మంది రిటైర్డ్ ఉద్యోగులకు కలెక్టర్ సత్యనారాయణ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో హెల్ప్‌డెస్క్‌ను ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో కొందరు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు వెనుకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో సేవచేసే అదృష్టం అందరికీ రాదన్నారు. ఇక ప్రతిరోజూ రిటైర్డ్ ఉపాధ్యాయులు హెల్ప్‌డెస్క్ ద్వారా రోగులకు సలహాలు, సూచనలు అందించి సహాయం చేస్తారన్నారు. అనంతరం 16 మంది స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం సభ్యులకు కలెక్టర్ ఐడెంటీ కార్డులను అందించి నియమకపత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ అజయ్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్, తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీవో నాగరాజు, స్వచ్ఛంద ఆరోగ్య నేస్తం సభ్యులు గంగారం, ఈశ్వర్, విఠల్‌రావ్, నాగ్‌నాథ్, రామారావ్ పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగులకు ఐడీకార్డులు అందజేస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

భూప్రక్షాళన రికార్డుల పరిశీలన

భూ ప్రక్షాళన రికార్డులను మాన్యువల్‌గా పహానీలలో నమోదును త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యనారయణ ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీ కార్యాలయంలో వీఆర్వోలు, పలు శాఖలకు చెందిన సిబ్బంది పూర్తి చేసిన భూప్రక్షాళన రికార్డులను మ్యానువల్‌గా పహానీలో నమోదు చేస్తుండడంతో కలెక్టర్ పరిశీలించారు. మండలంలోని ప్రసిద్ధి చెందిన సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం కలెక్టర్ సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శరద్‌జోషి, అరవింద్ మహారాజ్ ఆలయంలో పూజలు చేసి కలెక్టర్‌కు ప్రసాదాలు అందించారు.

మరుగుదొడ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

బిచ్కుంద(జుక్కల్) : వ్యక్తిగత మరుగుదొడ్లలో ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిచేయడానికి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం బిచ్కుందలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా సమస్యలపై ప్రజలు అందించిన వినతిపత్రాలను స్వీకరించారు. ఆయా శాఖల అధికారులకు వినతులు పంపించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు. జనవరి 25వరకు మరుగుదొడ్ల లక్ష్యాన్ని పూర్తిచేయాలని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వాటి అవశ్యకతపై అవగాహన కల్పించి మరుగుదొడ్లు కట్టుకునే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో చాలా వెనుకబడి ఉన్నారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల బిల్లులు చెల్లించడానికి నిధులు లేవు లబ్ధిదారులు కట్టుకోడానికి ముందుకు రావడం లేదని అధికారులు కలెక్టర్ వెల్లడించగా కలెక్టర్ స్పందించి గ్రామ పంచాయతీలో ఉన్న 14వ ఆర్థిక సంఘం నిధులతో బిల్లులు చెల్లించాలని ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు ఉండేవిధంగా చూడాలని జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. డీఈవో మధుసూదన్, బాన్సువాడ ఆర్డీవో పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ





బాన్సువాడ: నిజాంసాగర్ మండలం మగ్దూంపూర్ జీపీ పరిధిలోని కోనతండాలో 15 రోజులుగా తాగునీటి పైప్‌లైన్ లీకేజీ అవుతోంది. దీంతో రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. వాటర్‌మెన్‌కు చెప్పినా, జీపీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. -ఫొటో పంపినవారు: ప్రతాప్‌సింగ్, కోనతండా.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9951907862
9705346578

వైభవంగా అయ్యప్ప పడిపూజ

నిజాంసాగర్: మండలంలోని మహమ్మద్‌నగర్ హనుమాన్ ఆలయం ప్రాంగణంలో శనివారం అయ్యప్ప స్వామి పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వాములు మణికంఠుడికి అభిషేకాలు, మెట్ల పూజలు చేశారు. ఎల్లారెడ్డికి చెందిన గురుస్వామి చంద్రం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా సాగింది. అనంతరం స్వాములు ఇరుముడులతో శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి బయలు దేరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు హనుమాన్ ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది. అనంతరం ఆలయంలో భక్తులకు స్వాములు అన్నదానం నిర్వహించారు. గురు స్వాములు అమర్‌సింగ్, సంఘమేశ్వర్‌గౌడ్, గంగారాం, సత్యాగౌడ్, మహేశ్‌గౌడ్, స్వాములు మహేందర్, జక్సాని అనిల్, నాగరాజు, అంబయ్య, శేఖర్, నాయకులు వాజిద్‌అలీ, దఫేదార్ విజయ్‌కుమార్, రమేష్‌యాదవ్, జక్సాని శ్రీనివాస్, ఎలగందల రమేష్‌గుప్తా, భానుప్రకాష్ ఉన్నారు.

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

మద్నూర్: మండలానికి చెందిన 50 మంది అయ్యప్ప స్వాములు శనివారం కేరళలోని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆయలంలో గురుస్వాములు వైభవంగా అయ్యప్ప పడిపూజను నిర్వహించారు. కన్నే మూల మహాగణపతి, పలనివాస సుబ్రహ్మణ్య, శబరి గిరీశ అయ్యప్ప స్వామికి 18 మెట్లపూజను అత్యంత నిర్వహించారు. గురుస్వామి లక్ష్మణ్, రాజు, అనిల్ పటేల్ ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడిని కట్టారు. హనుమాన్ మందిర్‌లో ఇరుముడి కట్టుకున్న అయ్యప్ప స్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. 41 రోజులపాటు కఠోర దీక్షలో ఉన్న స్వాములు మకర సంక్రాంతికి శబరిమలలో మకర జ్యోతి దర్శనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా చుట్టూ పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయం వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అనంతరం స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



మద్నూర్‌లో ఇరుముడి కట్టుకుంటున్న స్వాములు



మహమ్మద్‌నగర్‌లో అయ్యప్ప పడిపూజ

బిచ్కుంద: అయ్యప్ప స్వాములు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేసి గురుస్వాములతో ఇరుముడులు కట్టుకొని కేరళకు బయలుదేరి వెళ్లారు. అనంతరం స్వాములు గణపతి మందిరంలో 128 వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. స్వాములను సాగనంపేందుకు కుటుంబ సభ్యులు, భక్తులు ఆలయానికి భారీగా తరలివచ్చారు.

స్వాములకు మైనారిటీల భిక్ష

పిట్లం: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మండల కేంద్రానికి చెందిన ముస్లింలు శనివారం అయ్యప్ప, శివ స్వాములకు భిక్ష(అన్నదానం)ను ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కరీం మాట్లాడుతూ పిట్లంలో నాలుగేళ్లుగా స్వాములకు భిక్షను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మండలంలో మత సామరస్యానికి తాము పాటుపడుతున్నామని పేర్కొన్నారు. భారత దేశంలో మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నదే తమ అభిమతమన్నారు. అందరూ దేశ భక్తి కలిగి ఉండాలని కోరారు. అనంతరం అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు మైనారిటీలకు శాలువా, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, అయ్యప్ప, శివ స్వాములు, మైనారిటీలు, నాయకులు పాల్గొన్నారు.



శివ స్వాములకు అన్నదానం చేస్తున్న మైనారిటీలు

న్యూస్ బాక్స్

శ్రీవారికి వెండి అభయహస్తాలు

బీర్కూర్: తెలంగాణ తిరుమల దేవస్థానంగా భాసిల్లుతున్న శ్రీవేంకటేశ్వర ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తిమ్మాపూర్‌కు చెందిన అచ్చాయమ్మ అనే భక్తురాలు శ్రీవారికి రూ.45 వేలు విలువ చేసే వెండి అభయహస్తాలు చేయించి సమర్పించింది. వాటిని శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ మేనేజర్ కృష్ణారెడ్డికి అందజేశారు. ప్రభుత్వం, దాతలు, భక్తులు అందిస్తున్న సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి సాధిస్తోందని ఆలయ మేనేజర్ అన్నారు.



అభయహస్తాలు అందిస్తున్న భక్తురాలు

హనుమాన్ ఆలయంలో భక్తుల సందడి

సలాబత్‌పూర్(మద్నూర్): మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం సందర్భంగా భక్తులతో సందడిగా మారింది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం నిండిపోయింది. ఆలయ అర్చకులు శరద్, అరవింద్ మహరాజ్ ఆలయంలో పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఆలయంలో భక్తులు సత్యనారాయణ వ్రతాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీ ఊరేగింపు సేవ నిర్వహించారు. భక్తులు, వార్కారీలు ఆలయంలో భజనలు, కీర్తనలు చేశారు.

మండలానికి ఇద్దరు వీఆర్వోలు

నస్రుల్లాబాద్: మండలానికి ఇద్దరు పదోన్నతిపై వీఆర్వోలు వచ్చారని తహసీల్దార్ సంజయ్‌రావు తెలిపారు. దీంతో ఇన్ని రోజులుగా ఉన్న వీఆర్వో కొరత కొద్ది మేర తగ్గనున్నదన్నారు. నిజామాబాద్‌లో వీఆర్ఏలుగా పని చేస్తున్న సందీప్, ఎన్.శ్రీనివాస్‌ను మండలానికి కేటాయించినట్లు తెలిపారు. సందీప్‌ను మైలారం, బొప్పాస్‌పల్లి గ్రామాలకు, శ్రీనివాస్ బొమ్మన్‌దేవ్‌పల్లి క్లస్టర్‌కు కేటాయించామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

కప్పి పుచ్చుకునేందుకే తప్పుడు ప్రకటనలు

పిట్లం: అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ తప్పులను కప్పి పుచ్చుకునేందుకే అధికారులు, స్థానిక నాయకులతో తప్పుడు ప్రకటనలు ఇప్పిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన పిట్లం జీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కారెగాంకు చెందిన బోయిని సాయిలు వీఆర్ఏగా పనిచేసి, అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను అడ్డుకున్నందుకే చంపివేశారన్నారు. సాయిలు వీఆర్ఏగా పనిచేయకుంటే ఇన్ని రోజులు తహసీల్‌లో అతడి సేవలు పొందినది ఎవరని ప్రశ్నించారు. సర్పంచ్ గంగారాం, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, సూరత్‌వంత్ రెడ్డి, మహిపాల్ గౌడ్, నర్సింహచారి, రాము, శివ, చింతల సాయిరెడ్డి ఉన్నారు.

సాయిలు మృతిపై రాద్ధాంతం తగదు

కారెగాంలో ఈనెల 3న సాయిలు ఘటనపై అనవసర రాద్ధాంతం తగదని జిల్లా టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి హితవు పలికారు. శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 3న రాత్రి ఖంబాపూర్ రోడ్డు మార్గంలో ప్రమాదవశాత్తు ఇటుక ట్రాక్టర్ ద్వారా ప్రమాదానికి గురై సాయిలు మరణించాడే తప్పా, ఇసుక మాఫియా ప్రమేయం లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు అవసరవ ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ రజనీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీ జగదీష్, లక్ష్మారెడ్డి, మహిపాల్ రెడ్డి, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, హన్మంత్‌రావ్, రహమతుల్లా ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలి

బాన్సువాడ టౌన్: పెండింగ్‌లో ఉన్న ఫీజులను వెంటనే విడుదల చేయాలని భారతీయ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు బాలునాయక్ అన్నారు. శనివారం బాన్సువాడ ఎస్ఆర్ఎన్‌కేలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2016-17 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కాలర్‌షిప్ రూ.1600 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఫీజులు రాకవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో బీవీఎస్ నాయకులు కిరణ్, శ్రీను, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నిజాంసాగర్: మండలంలోని అచ్చంపేట సొసైటీ చైర్మన్ వహీద్ కుటుంబీకులను శుక్రవారం ఎమ్మెల్యే హన్మంత్ సింధే పరామర్శించారు. కొన్ని నెలల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న వహీద్ ఐదు రోజుల కింద మృతిచెందాడు. అచ్చంపేట సొసైటీ వైస్ చైర్మన్‌గా, టీఆర్ఎస్ నాయకుడిగా వహీద్ అందించిన సేవలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని కుటుంబీకులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ నాయకులు గైని విఠల్, దాచ కిషన్, మంద బల్‌రాం, శ్రీనివాస్, రాములు, శ్రీధర్ ఉన్నారు.



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సింధే

అంబేద్కర్ ఫెలోషిప్ రావడం అభినందనీయం

బాన్సువాడ టౌన్: పట్టణానికి చెందిన సందుల గంగారాంనకు అంబేద్కర్ ఫెలోషిప్ రావడం అభినందనీయమని బోర్గం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం బోర్గం గురుకుల పాఠశాల ఆవరణలో సందుల గంగారాంను ఆమె సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు దేవేందర్‌రెడ్డి, మైశయ్య, ఉపాధ్యాయ బృందం వసంతి, భాగ్యలక్ష్మి, పద్మావతి, శ్రీవాణి పాల్గొన్నారు.

వెండితెర

బాన్సువాడ
ఎంసీప : మహేశ్వరి
2కంట్రీస్ : వెంకటేశ్వర
11.15, 2.15, 6.15, 9.15

జుక్కల్
జవాన్ : పరమేశ్వరి(బిచ్కుంద)
జవాన్ : వెంకటేశ్వర(పిట్లం)
11.15, 2.15, 6.15, 9.15

పౌష్టికాహారం అందించాలి



మద్నూర్‌లో మాట్లాడుతున్న పీడీ రాధమ్మ



బీర్కూర్‌లో అవగాహన కల్పిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ నీలవేణి

మద్నూర్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ జిల్లా పీడీ రాధమ్మ సూచించారు. మండల కేంద్రంలోని సీడీపీవో కార్యాలయాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. మండలంలో ఖాళీగా ఉన్న మూడు ఆయా పోస్టులు, ఒక కార్యకర్త పోస్టుకు దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఆమె తనిఖీ చేశారు. అనంతరం సూపర్‌వైజర్‌లతో మాట్లాడారు. చిన్నారుల ఆలనపాలనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు స్థానికంగా ఉండాలని లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. ఆమె వెంట ఐసీడీఎస్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పు చేసుకోవాలి

బీర్కూర్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని మండల కేంద్రంలోని పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ నీలవేణి సూచించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య చికిత్సలు అందించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కేసీఆర్ కిట్‌తో పాటు నగదు ప్రోత్సాహకాన్ని అందుకుని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

Zone Guide

నేడు కొచ్చరు మైసమ్మ ఆలయంలో పూజలు

నస్రుల్లాబాద్: మండలంలోని మైలారంలో గల కొచ్చరు మైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని సర్పంచ్ సాయిరాం యాదవ్ తెలిపారు. భక్తులకు కొంగు బంగారంగా నిలుస్తున్న అమ్మను దర్శించుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రజలే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారన్నారు. ఇక్కడికి వచ్చు భక్తుల సౌకర్యార్థం నీటి సదుపాయం, నీడ సదుపాయం కల్పించామన్నారు.

ప్రయోగాలతో విద్యార్థులకు మేలు



కోనాపూర్‌లో విద్యార్థులతో ప్రయోగాలు చేయిస్తున్న ఉపాధ్యాయులు

బాన్సువాడ టౌన్: విద్యార్థులకు ప్రయోగాల ద్వారా వివరించిన పాఠాలు ఉపయోగకరంగా మారతాయని ఆగస్త్య ఫౌండేషన్ ప్రతినిధి రాందాస్ అన్నారు. శనివారం మండలంలోని కోనాపూర్ పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాక్టికల్ నిర్వహించారు. తేలియాడే వస్తువులు, సౌండ్‌పై విద్యార్థులకు ప్రయోగాలు చేయించారు. ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ ప్రయోగాలు విద్యార్థులకు ఉపయోగపడతాయన్నారు. పాఠశాల హెచ్‌ఎం పుష్పవతి, ఉపాధ్యాయులు పవన్, బసంత్, ఫౌండేషన్ ప్రతినిధులు సంగమేశ్వర్, అనిల్ పాల్గొన్నారు.

వరిలో నూతన సాగు పద్ధతులను పాటించండి: జేడీఏ



వరుస పద్ధతిని పరిశీలిస్తున్న జేడీఏ నాగేంద్రయ్య

బాన్సువాడ టౌన్: వరి నాటే విధానంలో నూతన పద్ధతి అవలంబించడం రైతులకు మేలు చేకూరుతుందని జిల్లా వ్యవసాధికారి నాగేంద్రయ్య అన్నారు. శనివారం మండలంలోని జక్కల్‌దాని తండాలో వరుస సాళ్లలో సాగు చేసే విధారంతో వరి నాటు వేస్తుండడంతో జేడీఏ పరిశీలించారు. రైతు జక్రామ్‌కు పలు సలహాలు, సూచనలు చేశారు. నూతన పద్ధతితో దిగుబడి పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రైతులందరు నూతన పద్ధతులతో పంటలను సాగు చేయాలని సూచించారు. ఆయన వెంట ఏడీఏ చంద్రశేఖర్, ఏవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈవోలు ఉన్నారు.

'అయుత ధర్మదీక్ష'కు టీటీఎఫ్ మద్దతు



మాట్లాడుతున్న టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ

బాన్సువాడ టౌన్: సీపీఎస్ రద్దు, ఓపీఎస్ సాధించేందుకు ఈనెల 7న తలపెట్టిన ఆయుత ధర్మ దీక్షకు టీటీఎఫ్ పూర్తి మద్దతు ప్రకటించిందని టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వై.సత్యనారాయణ అన్నారు. శనివారం తాడ్కోల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్షన్ అనేది భిక్ష కాదు, ఉద్యోగుల హక్కు అని అన్నారు. ఇలాంటి సమస్యలు ఉద్యమాలతోనే పరిష్కారమవుతాయని, సీపీఎస్ రద్దుతో ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌ను త్వరగా ఆమోదించాలన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈవో, హెచ్‌ఎం, జేఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సమావేశంలో టీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సాయిలు, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి, మచ్చేందర్ పాల్గొన్నారు.

నేడు గాండ్ల తేలికుల సంఘం సమావేశం

తాడ్వాయి: బిచ్‌కుంద మండల కేంద్రంలో ఆదివారం గాండ్ల తేలికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గాండ్ల తేలికుల కుల సభ్యుల సమావేశం నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రతినిధులు గాండ్ల సాయిలు, మండల అధ్యక్షుడు గాండ్ల మల్లేష్ తెలిపారు. వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా స్థాయి కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిలాల్లోని అన్ని గ్రామాల గాండ్ల తేలికుల కులస్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఈ సమావేశాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

వికలాంగుల సమస్యలపై 22న కలెక్టరేట్ ముట్టడి



బాన్సువాడ: వికలాంగులకు నెలనెలా అందించే పింఛన్‌ను రూ.5వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌లను ముట్టడిస్తున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన మాట్లాడారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పింఛన్‌ను పెంచాలని, దేశవ్యాప్తంగా ఒకేవిధానాన్ని అమలు చేయాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో వికలాంగులకు 10శాతం కేటాయించాలని, ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 24, 25 తేదీల్లో రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు నిజామాబాద్‌లో ఉంటాయని, వీటిని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు పి.గంగాధర్, ఉపాధ్యక్షుడు ఎం.మారుతి, గోనె సాయిలు, గంగాధర్ చారి, మేఘమాల, రాజశ్వరి, రదముటు, కృష్ణ, సాయిలు, ఫయాజ్, విజయ్‌కుమార్ ఉన్నారు.

ఇంటర్వ్యూ



వెంకటేశ్వర్లు
ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్
అంశం : తాగునీరు

బాన్సువాడ:

- ఇంటింటికీ నల్లా కనెక్షన్‌ల పరిస్థితి ఏమిటి?
- సీఎం కేసీఆర్ లక్ష్యం ప్రతి ఇంటికి మంచినీరు అందించడం. అందులో భాగంగానే మిషన్ భగీరథ పనులు వేగంగా సాగుతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చే కార్యక్రమం సాగుతోంది. ఇది పూర్తిగా ఉచితం.
- నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్ని కనెక్షన్లు ఇచ్చారు?
- ప్రతి ఐదుగురు ఉన్న ఇంట్లో ఒక నల్లా కనెక్షన్ ఇస్తాం. ఇలా ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ నల్లా కనెక్షన్లు ఇస్తాం. ఇప్పటి వరకు బాన్సువాడ నియోజకవర్గంలోని దేశాయిపేటలో 704 కనెక్షన్లు, పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో మరో 700 కనెక్షన్లు ఇచ్చాం. త్వరలో నియోజకవర్గంలోని సుమారు 70వేల ఇండ్లకు కనెక్షన్లు ఇస్తాం. మంత్రి పోచారం ప్రత్యేక శ్రద్ధతో ఈ పనులు త్వరగా సాగుతున్నాయి.
- పైప్‌లైన్ పనులు ఇంకా పూర్తి కాలేదు?
- పైప్‌లైన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారీ పైప్‌లైన్ల నిర్మాణం పూర్తయ్యే వరకు మేం ఇంటింటికీ కనెక్షన్లు ఇవ్వడం పూర్తి చేస్తాం. జిల్లా వ్యాప్తంగా 563 ట్యాంకులను నిర్మించాల్సి ఉండగా, ఇప్పటికే 176 ట్యాంకులు పూర్తయ్యాయి.
- ఎప్పటి లోగా పనులు పూర్తవుతాయి?
- జనవరి నెలాఖరులోపు నల్లా కనెక్షన్లు ఇస్తాం. సింగూరు నుంచి పైప్‌లైన్లు కనెక్ట్ అయిన వెంటనే నీళ్ల పంపిణీ ప్రారంభమవుతుంది. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకొంటాం.

ఎవరూ లేకుండానే గ్రామసభ



సభలో మాట్లాడుతున్న కార్యదర్శి సునీత

నస్రుల్లాబాద్: మండలంలోని నాచుపల్లిలో ఎవరూ లేకుండానే శనివారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ లేని సమయంలో అధ్యక్షత వహించాల్సిన ఉప సర్పంచ్ అంజయ్య లేకుండానే గ్రామసభను కార్యదర్శి సునీత నిర్వహించారు. అధికారులు, గ్రామ ప్రజలు లేకుండా గ్రామసభ జరుపడం ఏంటని కొందరు ప్రశ్నించారు. ఆరోగ్య కార్యకర్త స్రవంతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు మాత్రమే వచ్చారు. కనీసం ఫీల్డ్ అసిస్టెంట్ కూడా రాకపోవడం కొస మెరుపు.



హలో సాక్షి..

నాగిరెడ్డిపేట : 97053 46576,
ఎల్లారెడ్డి : 94402 87664,
తాడ్వాయి : 97054 44067,
గాంధారి : 94416 32758,
సదాశివనగర్ : 97053 46556,
లింగంపేట : 94416 31688
ఎల్లారెడ్డిరూరల్: 9441202643
రామారెడ్డి : 9493310996

వృథాగా చేతిపంపు



ఎల్లారెడ్డిరూరల్: పట్టణంలోని బస్టాండ్‌లో చేతి పంపు మరమ్మతులు లేక తుప్పు పట్టింది. ప్రయాణీకులకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రవాణా శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి ప్రయాణీకులకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలను తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నెంబర్ : 9705346576

సమావేశాలు నిర్వహించాలి

డీపీఎం సుధాకర్



మాట్లాడుతున్న డీపీఎం సుధాకర్

నాగిరెడ్డిపేట: గ్రామాల్లోని ప్రతి మహిళాసంఘం సభ్యులు ప్రతినెలా రెండుసార్లు సమావేశాలు నిర్వహించుకోవాలని సంస్థాగత నిర్మాణ డీపీఎం సుధాకర్ సూచించారు. మండలకేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శనివారం పలుగ్రామాల వీవోఏల తోపాటు ఐకెపి సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళాసంఘాల్లోని అర్హులైన సభ్యులందరికీ బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలను ఇవ్వాలన్నారు. రుణాల రికవరీ 100 శాతం అయ్యేలా వీవోఏలు కృషి చేయాలన్నారు. వీవోఏలు ప్రతినెలా 10 చిన్న సంఘాలను ఆడిట్ చేసి నివేదికలు సమర్పించాలని ఆయన చెప్పారు. గ్రామాల్లో నిలిచిపోయిన మహిళా సంఘాలను పునరుద్ధరించాలని, మిగిలిపోయిన పేదమహిళలతో కొత్తసంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నా రు. అన్ని స్వయంసహాయక సంఘాలు 'ఏ' లేదా 'బీ'గ్రేడ్‌లో ఉండేలా చేడాలన్నారు. సమావేశంలో మండలసమాఖ్య అధ్యక్షురాలు బాలమణి, స్త్రీనిధి ఏజీఎం శ్రీనివాస్, ఏపీఎం జగదీశ్, స్త్రీనిధి అసిస్టెం ట్ మేనేజర్ సాధన, సీసీలు దత్తు, రమేష్, నారాయణ, రషీద్, శ్రీనివాస్‌రెడ్డి, బాలపోచయ్య, సు జాత, అకౌంటెంట్ రాజు, ఆపరేటర్ రవి ఉన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ



తూకం పరిశీలిస్తున్న డీఎస్‌వో

లింగంపేట: మండల కేంద్రంలోని రేషన్ దుకాణాలను శనివారం కామారెడ్డి డీఎస్‌వో రమేశ్ తనిఖీ చేశారు. రేషన్ దుకాణాలు 1, 2లో సరుకుల తూకం పరిశీలించారు. తూకంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. స్టాకును పరిశీలించారు. వేళలు పాటించి, దుకాణాల్లో ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎల్లారెడ్డి డీటీ వెంకటేశం, డీలర్లు శ్రీహరి, రమేశ్, కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

తాడ్వాయి: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో రామ స్వామి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌లకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 6 నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లందరు ప్రభుత్వ పాఠశాలలో చదువేలా చూడాలన్నారు. బడి బయట పిల్లలు ఉండరాదన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేని యెడల తమకు నివేదికలు పంపించాలన్నారు. ఎస్ఎంసీ సభ్యులు తరచుగా పాఠశాలలను తనిఖీ చేసి పాఠశాలల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎచ్ఎంలు సంగమేశ్వర్, శ్రీనివాస్, నర్సిములు, కమల, హన్మంతురావు తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

లింగంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈవో రామస్వామి అన్నారు. శనివారం మండలంలోని నల్లమడుగు ఉన్నత పాఠశాల, శెట్పల్లిసంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులు, సుశిక్షుతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రణాళికాబద్దంగా చదివిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. చిన్నారులకు గుడ్లు, పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎండీఎం భోజనం అందరు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం వేణుగోపాలస్వామి, బాల్‌రెడ్డి, సిబ్బంది, సీఆర్పీలు సంజీవ్ ఉన్నారు.

న్యూస్ బాక్స్

గోదావరి పైపులైన్‌కు లీకేజీ



రామారెడ్డి: సదాశివనగర్ మల్లన్నగుట్ట వద్ద నుంచి వివిధ గ్రామాల ట్యాంకులకు సరఫరా అవుతున్న గోదవరి నీరు పైపులైన్‌కు లీకేజీతో నిత్యం రోడ్ల పాలవుతోంది. రామారెడి గ్రామంలో శనివారం పైపులైన్‌కు లీకేజీ కావడంతో నీళ్ల వృథాగా పోయాయి. రోడ్డు విస్తరణ పనులు జరుగుతుడడంతో రోడ్డు బుదరమయ్యంగా తయారైంది. అధికారులు స్పందించి లీకేజీ కాకూండా చర్యలు తీసుకోవానలి ప్రజలు కొరుతున్నారు.

ప్రసవాల సంఖ్య పెంచాలి



సదాశివనగర్: ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలని జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతలకు కేసీఆర్ కిట్‌ను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంజ విజయ శివకుమార్, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీవో చంద్రశేఖర్, పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్, వీడీసీ చైర్మన్ పాపనొల్ల బీరయ్య, ఎంపీటీసీ లక్ష్మిభూమాగౌడ్, సర్పంచ్ గంగమణి రాజన్న, సూపర్‌వైజర్‌లు శ్రీనివాస్ రెడ్డి, రాజశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పశువులకు టీకాలు వేయించాలి



గేదెలకు టీకాలు వేస్తున్న జేడీ రమేశ్

లింగంపేట: పశువులకు టీకాలు వేయించడం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని జేడీ రమేశ్ అన్నారు. శనివారం ఆయన మెంగారంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఆయన మట్లాడారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువులకు ఎప్పటికప్పు పరీక్షలు నిర్వహించాలన్నారు. పశువులకు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం 96 గేదెలు, 36 ఆవులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచి ప్రసాద్, ఎజీస్, రైతులు పాల్గొన్నారు.

'పారిశుధ్యంపై అశ్రద్ధ వద్దు'



గాంధారి: మండల పరిధిలోని నాగ్లూర్ గ్రామాన్ని శనివారం సందర్శించి నట్లు ఎంపీడీవో సాయాగౌడ్ తెలిపారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.


ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాల్సిందే..



గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

రామారెడ్డి: ఇసన్నపల్లి గ్రామంలో శనివారం సర్పంచ్ ముచ్చమనేమ్మ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. కార్యదర్శి సవీత గ్రామ ఆదాయ–వ్యయాలను ప్రజలకు చదివి వినిపించారు. సర్పంచ్ ముచ్చమనేమ్మ మాట్లాడుతూ స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఇంటికి మరుగుడొడ్డి నిర్మించుకోవాలన్నారు. ఇప్పటి వరకు గ్రామంలో 95 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాన్నారు. గ్రామంలో వందశాతం మరుగుదొడ్లను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాము, బుద్ద నర్సింలు, దొమకొండ తిరుపతి, చెట్టుపల్లి చంద్రయ్య, మత్తడి స్వామి, గొల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

5.5 కిలోల కణతి తొలగింపు



ఎల్లారెడ్డి: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో శనివారం రాత్రి ఆపరేషన్ చేసి 5.5కిలోల కణతిని తొలగించారు. కొట్టాల్ గ్రామానికి చెందిన లింగవ్వ కొంత కాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్నదని వైద్యులు రవీంద్ర మోహన్ తెలిపారు. లింగవ్వకు స్కానింగ్ చేయగా కడుపులో పెద్ద కణతి ఏర్పడడంతో తరుచూ కడుపు నొప్పి వస్తున్నట్లు గుర్తించారు. శనివారం రాత్రి ఎల్లారెడ్డి సూపర్ స్పెషల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేసి 5.5 కిలోల కణతిని తొలగించినట్లు ఆయన తెలిపారు.

వెండితెర



ఎల్లారెడ్డి
లక్ష్మి టాకీస్: హలో
11.00, 2.00, 6.00, 9.00

విజయవంతం చేయాలి

సదాశివనగర్: ఈ నెల 28, 29, 30 తేదీలలో నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ సూచించారు. శనివారం పీహెచ్‌సీలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పీహెచ్‌సీ పరిధిలో 0–5 సంవత్సరాల లోపు పిల్లలు 3,174 ఉన్నారన్నారు. 25 బూత్‌లను ఏర్పాట్లు చేశామని, ఒక మోబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావ్, ఎంపీపీ బంజ విజయ శివకుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, తహశీల్దార్ అమీన్‌సింగ్, సూపర్‌వైజర్‌లు శ్రీనివాస్ రెడ్డి, రాజశ్రీ, వీడీసీ చైర్మన్ బీరయ్య, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నాగిరెడ్డిపేట: జప్తిజాన్కంపల్లి గ్రామానికి చెందిన ఐకెపి సీఏ పిక్లానాయక్‌కు ఆరు నెలల వేతనానికి సంబంధించిన చెక్కును గ్రామసర్పంచ్ దేశబోయిన సాయిలు అందజేశారు. నెలకు రూ.3 వేల చొప్పున ఆరు నెలలకు సంబంధించి రూ.18 వేల చెక్కును సీఏకు అందజేశారు. చెక్కు అందజేత కార్యక్రమంలో గ్రామసంఘం అధ్యక్షురాలు ఫాతిమా, సీసీ శ్రీనిఆస్‌రెడ్డి, ఏఫ్‌ఏ రాములు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

గాంధారి: ముదొల్లిలో మైనార్టీల ప్రార్థన మందిరం(మసీదు) నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ప్రకటించారని ముదొల్లి టీఆర్ఎస్ నాయకుడు మోహన్ యాదవ్ తెలిపారు. శనివారం గ్రామానికి చెందిన మైనార్టీలతో కలిసి హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశామన్నారు. మహబూబ్, గులాం, మాలిక్, మోహిన్ ఖాన్ పాల్గొన్నారు.

ఏఎస్సైల కేటాయింపు

రామారెడ్డి: రామారెడ్డిలో ఏర్పాటు అయిన పోలీసుస్టేషన్‌లో ఖాళీగా ఉన్న రెండు ఏఎస్సై పోస్టులు భర్తీ అయ్యాయి. భిక్కనూర్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన గణపతి, నిజామాబాద్ క్రైం విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన అశోక్ పదోన్నతిపై ఏఎస్సైలుగా రామారెడ్డికి బదిలీ అయ్యారు. ఇద్దరు శనివారం బాధ్యతలు స్వీకరించారు.

సేంద్రియ వ్యవసాయం మేలు

రామారెడ్డి: సేంద్రియ వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయశాఖ జేడీఏ రత్నకుమారి అన్నారు. మండల కేంద్రంలో శనివారం విత్తనోత్పత్తిపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో అమె మాట్లాడారు. కృత్రిమ ఎరువుల వినియోగంతో పెట్టుబడి ఖర్చు పెరగడంతో పాటుగా అనారోగ్యం పాలుతున్నారన్నారు. తక్కువ నీటితో ఎక్కువ లాభం వచ్చే తరుతడి పంటలను రైతులు సాగు చేయడం వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గి, రైతులకు మేలు జరుగుతుందన్నారు. యాసంగిలో రైతులు తక్కువ నీటితో సాగు చేసే తరుతడి పంటలను పండించాలన్నారు. సేంద్రియ వ్యవసాయం పై రైతులు అడిగిన సందేహాలను రత్నకుమారి నివృత్తి చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, జెడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు, ఈవో హరిష్‌కుమార్, ఏఈవోలు పాషా, ప్రణిత, నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ రంగు రవీందర్‌గౌడ్, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు తుపాకుల రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జేడీఏ రత్నకుమారి

డంపింగ్ యార్డులు నిర్మించాలి

ఎల్లారెడ్డి: పట్టణ శివారులో చెత్తను వేయడానికి 8 డంపింగ్ యార్డుల నిర్మాణానికి తీర్మానం చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సాయిలు తెలిపారు. శనివారం సర్పంచ్ దేవేందర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సభను నిర్వహించారు. దుకాణాల సముదాయాల ముందు చెత్త బాగా పేరుకు పోయిన చెత్తను దుకాణా సముదాయాలలో ఉన్న వ్యాపారులు చెత్తను తీసివేయాలని, 40 చెత్త బుట్టలను కొనుగోలు చేయాలని గ్రామ సభలో తీర్మానం చేశారు. ఎంపీపీ నక్క గంగాధర్, జెడ్పీటీసీ సామెల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

తాడ్వాయి: గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని డీపీవో రాములు అన్నారు. మండలంలోని దేమికలాన్ గ్రామంలో శనివారం నిర్వహించిన గ్రామసభకు హాజరై మాట్లాడారు. గ్రామంలో అవసరం ఉన్న చోట డ్రైనేజీలు, సీసీ రోడ్ల పనులు చేసుకోవాలన్నారు. శ్మశాన వాటికల అభివృద్ధికి కూడా కర్చు చేయవచ్చన్నారు. ప్రజలు పెండింగ్ ఇంటి పన్నులు, నల్ల బిల్లులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో సర్పంచ్ ఎల్లయ్య, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి ముజాఫర్ బేగ్, కారోబరు శ్రీనివాస్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి



తాడ్వాయి: టీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

సదాశివనగర్: టీఆర్ఎస్ బలోపేతానికి భివృద్ధికి కృషి చేయాలని వైస్ ఎంపీపీ రూపేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గడీల భాస్కర్, గ్రామాధ్యక్షుడు పోలీస్ బాల్‌రెడ్డి, నాయకులు రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ మర్రి సదాశివరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకుడు ఇర్షాద్, వీడీసీ చైర్మన్ పాపనొల్ల బీరయ్య, బంజ శివకుమార్, కమలాకర్ రావ్, రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

తాడ్వాయి: మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాయంలో మండల కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు.మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంరావు మాట్లాడారు. ఫిబ్రవరిలో ఎర్రపహాడ్ గ్రామంలో కందుల కొను కేంద్రాన్ని ప్రాంభించడం జరుగుతుందని అన్నారు. క్వింటాళుకు రూ.5450చొప్పున కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఎండ్రియాల్ గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి, పలువురు పార్టీలో చేరారు. రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రామారెడ్డి: గొల్లపల్లిలో నిర్వహించిన మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడారు. గొల్లకుర్మల సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు కృష్ణయాదవ్ , వార్డు మెంబరు అటికేల మల్లేష్‌యాదవ్, సింగిల్ విండో చెర్మన్ దశరత్‌రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న సీఎంకు పార్టీ కార్యకర్తలు ధన్యవాదాల తీర్మానం చేశారు. పట్టణంలోని టీఆర్ఎస్ మండల కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మంచిర్యాల విద్యాసాగర్, ఎంపీపీ నక్క గంగాధర్, జెడ్పీటీసీ సామెల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పప్పు వెంకటేశం, టీఆర్ఎస్ మండల కార్యదర్శి ప్యాలాల రాములు, సర్పంచులఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

Zone Guide

నేడు గాండ్ల తేలికుల సంఘం సమావేశం

తాడ్వాయి: బిచ్‌కుంద మండల కేంద్రంలో ఆదివారం గాండ్ల తేలికుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గాండ్ల తేలికుల కుల సభ్యుల సమావేశం నిర్వహించ నున్నట్లు జిల్లా ప్రతినిధులు గాండ్ల సాయిలు, మండల అధ్యక్షుడు గాండ్ల మల్లేష్ తెలిపారు. వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా స్థాయి కమిటీలు, మండల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిలాల్లోని అన్ని గ్రామాల గాండ్ల తేలికుల కులస్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ఈ సమావేశాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

పురుగు మందుల షాంపిల్స్ సేకరణ

లింగంపేట: మండల కేంద్రంలోని రైతు డిపోల్లో శనివారం ఏవో సాయిరమేశ్ పురుగు మందుల షాంపిల్స్ సేకరించారు. ఫెస్టిసైడ్ దుకాణాల్లో విక్రయిస్తున్న మందులు నాణ్యమైనవా కాదా పరిశీలించేందుకు హైదరాబాదులోని ల్యాబ్‌కు తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన శ్రీసాయి, రాజరాజేశ్వర, జైకిసాన్, తిరుమల, రైతుడిపోలు, ఎరువుల దుకాణాల్లో షాంపిల్స్ సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏఈవో సాయికిరణ్, యాదగిరి, కిషన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ



గాంధారి: దుర్గం గ్రామ పంచాయతీ పరిధిలోని లొంకతండా, జెమిని తండా, బీర్మల్ తండాలకు చెందిన మహిళలపై శనివారం ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయ పర్చింది. ఎలుగుబంటి బాధితులు మండల కేంద్రంలోని ఓ నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్నారు. బాధితులను కాంగ్రెస్ నాయకులు ఒడ్డెపల్లి సుభాష్ రెడ్డి పరామర్శించి వివరాలను తెలుసుకున్నారు. బాధితులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఆయనతో పాటు స్థానిక నాయకులున్నారు.

ఇంటర్వ్యూ



మధుకర్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎల్లారెడ్డి

అంశం : కళాశాల సమస్యలు

ఎల్లారెడ్డిరూరల్:

- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 672 మంది విద్యార్థులు ఉన్నారు.
- సైన్స్ విభాగంలో, ఆర్ట్స్ విభాగంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?
- సైన్స్ విభాగంలో 272 మంది విద్యార్థులు, ఆర్ట్స్ విభాగంలో 398 మంది విద్యార్థులు ఉన్నారు.
- వంద శాతం ఉత్తీర్ణతకు ఎలాంటి చర్యలను తీసుకుంటున్నారు?
- ఇంటర్మీడియట్‌లో వందశాతం ఉత్తీర్ణతకు విద్యార్థులను ఏ, బీ, సీ, మూడు కేటగిరిలుగా విభజించి సాయంత్రం వేళల్లో రెండు గంటల పాటు స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తున్నాం.
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి1 నుంచి ప్రారంభమవుతాయి
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఎప్పుడు ప్రారంభమవుతాయి?
- ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభమవుతాయి.

NRI Weekend

సొంతూరికి కొంత

పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటున్న ప్రవాస భారతీయులు ▪ తమ సంపాదనలో కొంత పలు అభివృద్ధికి పనులకు..
▪ పాఠశాలలు, ఆలయాల నిర్మాణాలు ▪ వృద్ధులకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం
▪ ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎన్ఆర్ఐలు



విదేశాల్లో స్థిరపడిన ఎందరో ప్రవాస భారతీయులు తమ సొంత గడ్డ కోసం కృషి చేస్తున్నారు. తాము సంపాదించిన డబ్బులో కొంత సొంతూరి అభివృద్ధి కోసం వెచ్చిస్తున్నారు. గ్రామాల్లో ఆలయాలు, పాఠశాలల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అలాగే విద్యార్థులు, అనాథలు, వృద్ధులకు చేయూతనందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

రూ.40 లక్షలతో ఆలయ నిర్మాణం



ఇందల్వాయి సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయం

ఇందల్‌వాయి(నిజామాబాద్ రూరల్): సొంత ఊరి కోసం ఏదైనా బృహత్తర దైవ కార్యక్రమం చేపట్టాలనుకున్నారు ఇందల్వాయి గ్రామానికి చెందిన సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులు. అనుకున్నదే తడవుగా వివిధ దేశాల్లో ఉన్న సుమారు 200 మంది కలిసి కమిటీలుగా ఏర్పడ్డారు. అలా ఏర్పడిన కమిటీలన్నీ చర్చించుకొని 2000 సంవత్సంలో గ్రామంలో సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. అప్పటినుంచి ప్రతి సభ్యుడు ప్రతి నెలా తన వంతుగా కొన్ని డబ్బులను కమిటీల వారీగా పోగేస్తూ వచ్చారు. తమ ఆలోచనను గ్రామంలో ఉన్న పెద్దలకు తెలపగా వారు కూడా ఉత్సాహంగా ఇక్కడ వారి ఆలోచనను అమలు పర్చేందుకు సిద్ధమయ్యారు.

రూ. 16 లక్షలతో భూ సేకరణ

2000 సంవత్సరంలోనే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ముఖ ద్వారం వద్ద జాతీయ రహదారికి పక్కన నాలుగు ఎకరాల భూమిని ఎకరాకు రూ. 4 లక్షల చొప్పున కొనుగోలు చేశారు. ఆ సంవత్సరంలోనే ఆలయ నిర్మాణ పనులను చేపట్టి శరవేగంగా పనులు జరిపించారు. ఆలయ నిర్మాణంలో భాగంగా డబ్బులకు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా గల్ఫ్‌లో ఉన్న యువకులు వెనకడుగు వేయకుండా ఇంటికి పంపే డబ్బులు కూడా ఆలయం కోసం పోగేశారు. వారి పట్టుదలకు గ్రామ ప్రజల కృషి తోడై చివరకు 2002లో సాయిబాబా ఆలయం సర్వాంగ సుందరంగా నిర్మాణం పూర్తి చేసుకుంది. అదే సంవత్సరం మార్చి 23న అంగరంగ వైభవంగా సాయిబాబా విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

ఆలయ నిర్వహణ గల్ఫ్ సంఘానిదే..

విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిన నాటి నుంచి 15 సంవత్సరాలుగా ఆలయ నిర్వహణ బాధ్యతలు పూర్తిగా సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులే చూసుకుంటున్నారు. ప్రతియేటా మార్చి 23న ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. దాంతోపాటు ప్రతి గురువారం భక్తులకు సాయి సన్నిధలో అన్నదానం చేస్తారు. 15 ఏళ్లుగా ఆలయ కమిటీలో సభ్యుల సంఖ్య 300 దాటడంతో ఆలయంలో కల్యాణ మండపం, విశ్రాంతి షెడ్లు, మామిడి చెట్ల పెంపకం కోసం ఆలయ కమిటీ సభ్యులు అదనంగా మరో రూ. 30 లక్షలు ఖర్చు చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు. తమకు దారి చూపిన దైవానికి గుడి కట్టించడం చాలా ఆనందంగా ఉందని, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ఇక్కడకు వచ్చే ఎంతోమంది భక్తుల కోరికలను సాయిబాబా తీర్చాలని సాయిబాబా ఆలయ కమిటీ(గల్ఫ్) సభ్యులు తెలిపారు.

సాయినాథుడి ఆశీర్వాదం



ఇందల్వాయికి చెందిన యువకులు గల్ఫ్‌కు వెళ్లి ఎంతో కష్టపడి భక్తితో కట్టుకున్న సాయిబాబా ఆలయంలో పూజారిగా ఉంటూ బాబాకు పూజలు చేస్తున్నందుకు గర్వపడుతున్నాను. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఆలయం నిర్మించిన గల్ఫ్ యువకులకు సాయిబాబా ఆశీర్వాదం ఎప్పుడూ ఉండాలని కోరుకుంటాను.

– కాందక్లై గోపాలాచారి, ఆలయ పూజారి

అదనపు గదులు నిర్మించారు



అంబారిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 5 అదనపు గదుల నిర్మాణానికి ఆయన ఆర్థిక సహాయం చేశారు. అంతకుముందు ఒక గదిని సొంతంగా నిర్మించి ఇచ్చారు. గ్రామంలో అందరూ చదువుకుని బాగుండాలని ఆయన కోరుకుంటారు. గ్రామాభివృద్ధికి కూడా సహాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

– రఘు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, అంబారిపేట

అనాథలకు అండగా..



అంబారిపేటలో ఎన్ఆర్ఐ ప్రభాకర్‌రావ్ ఆర్థిక సహాయంతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల

దోమకొండ: దోమకొండ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన గునిగంటి ప్రభాకర్‌రావ్ అమెరికాలో ఉంటూ గ్రామానికి నేటికి తన సేవలను అందిస్తున్నారు. ఆయన అమెరికా దేశంలోని హ్యూస్టన్ నగరంలో కార్డియాలజిస్టుగా పనిచేస్తున్నారు. గ్రామానికి చెందిన గునిగంటి వెంకట్‌రావు–పద్మావతిలకు నలుగురు కుమారులు కాగా ప్రభాకర్‌రావు మొదటివాడు. 1975లో అమెరికా వెళ్లడానికి ఈసీఎస్ పరీక్ష రాసిన ప్రభాకర్‌రావు అనంతరం అమెరికా వెళ్లారు. నాటినుంచి నేటి వరకు అక్కడే కార్డియాలజిస్ట్‌గా మంచి పేరు సంపాదించారు. ఆయనకు భార్య జానకి, ముగ్గురు కూతుళ్లు ప్రతిమ, పల్లవి, ప్రీతి ఉన్నారు. పుట్టిన ఊరికి సేవ చేయాలనే తపనతో ఆయన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు 2004లో 5 అదనపు గదుల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలోని మైసమ్మ ఆలయాభివృద్ధికి సైతం సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన పేదలైన వారికి దాదాపు 20 మందికి నెలకు రూ. 500 నుంచి రూ.1000 వరకు 5 సంవత్సరాలుగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో ఆయన 1983లో స్థాపించిన ప్రతిమ ఆస్పత్రి నేటికి చాలా మంది పేదలకు వైద్యసేవలు అందిస్తోందని గ్రామస్తులు తెలిపారు.

అనాథ వృద్ధులకు సహాయం..



అంబారిపేటకు చెందిన ప్రభాకర్‌రావు ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదులు నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశారు. గ్రామానికి చెందిన 20 మంది అనాథ వృద్ధులకు నేటికి రూ. 500 నుంచి రూ.1000 వరకు పంపుతున్నారు. అదేవిధంగా గ్రామ శివారులో గల మైసమ్మ ఆలయ అభివృద్ధికి కూడా నిధులు ఇచ్చారు. అమెరికాలో ఉన్నా ఆయన గ్రామానికి వచ్చినపుడు అవసరమైన వారికి సహాయం చేస్తున్నారు.

–కుంట కిష్టయ్య, గ్రామస్తుడు

ప్రభుత్వ బడిపిల్లలకు చేయూత



పాఠశాలకు కంప్యూటర్లను అందజేస్తున్న పవన్‌కుమార్ కుటుంబ సభ్యులు

కామారెడ్డి క్రైం: బాగా చదువుకుని ఉన్నతస్థానంలో నిలవడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు చేయూతనందించాలని ముందుకువచ్చాడు ఓ ఎన్ఆర్ఐ యువకుడు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన తృప్తి శోభ హన్మాండ్లుల కుమారుడైన పవన్ కుమార్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తనవంతు సహాయంగా రూ. 50వేల విలువ గల రెండు కంప్యూటర్లను ఇటీవల బహుమతిగా అందజేశాడు. అమెరికా నుంచి కంప్యూటర్ల కోసం డబ్బులు పంపించగా అతని కుటుంబ సభ్యులు పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమక్షంలో కంప్యూటర్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల చదువులకు తనవంతు సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఆయన చెబుతున్నారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నప్పటికీ తాను పుట్టి పెరిగిన ప్రాంతంలోని విద్యార్థుల గురించి ఆలోచిస్తూ సహాయం అందించడంపై పలువురు అతడిని అభినందిస్తున్నారు.

సేవా దృక్పథంతో..



ఇటీవల బోధన్‌లో విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లను అందిస్తున్న ఎన్ఆర్ఐ(ఫైల్)

బోధన్‌రూరల్(బోధన్): చిన్న వయస్సులోనే అగ్రదేశం అమెరికాలో స్టాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి ఉన్నతస్థాయికి ఎదిగినా సొంత ఊరికి తన వంతు సహాయం చేయాలని నిర్ణయించుకున్నాడు ఎన్ఆర్ఐ పల్నాటి పవన్ రాజా. బోధన్ పట్టణానికి చెందిన పల్నాటి నర్సారావు – విజయలక్ష్మి దంపతులకు ఉన్న ఇద్దరు కుమారుల్లో పవన్ రాజా మొదటి కుమారుడు. ఒకటో తరగతి నుంచి బీటెక్ వరకు బోధన్‌లోనే విద్యాభ్యాసం పూర్తి చేశాడు. 2012లో ఏడాది పాటు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో శిక్షణను పొందాడు. 2013లో అమెరికా వెళ్లాడు. అక్కడ న్యూజెర్సీ నగరంలో తల్లిదండ్రుల సహకారంతో ఆప్యూలెంట్ సాఫ్ట్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నాడు. పవన్‌రాజా ఏడాదిలో రెండు, మూడు నెలలు బోధన్‌కు వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటాడు. తాను పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలనుకున్నాడు. దీంతో ప్రతియేటా బోధన్ మండలంలోని పలు గ్రామాల్లోని పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య సామగ్రి, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు కావాల్సిన సామగ్రి అందజేస్తున్నాడు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు చేయూతనందిస్తున్నాడు. అలాగే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. భవిష్యత్తులో తాను మరిన్ని కార్యక్రమాలు సేవ కార్యక్రమాలు చేపాడతానని చెబుతున్నాడు.

బోధన్‌పై ప్రేమతో..



పుట్టి పెరిగిన ఊరికి ఏదైనా చేయాలనుకున్నా. అందుకే బోధన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, వృద్ధులకు తోచిన సహాయం చేస్తున్నాను. ఏటా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. భవిష్యత్తులో కార్యక్రమాలు నిర్వహిస్తా.

– పల్నాటి పవన్ రాజా, ఆప్యూలెంట్ సాఫ్ట్ సీఈవో, ఎన్ఆర్ఐ, బోధన్

పరోపకారమే పరమావధిగా..



నెమ్లిలో సాయిబాబా ఆలయం, (ఇన్‌సెట్లో) పట్లోల మోహన్‌రెడ్డి

బాన్సువాడ: ఎంతో ఉన్నత స్థానానికి ఎదిగినా కన్న భూమిని మరువలేదు ఆ ఎన్ఆర్ఐ. లక్షలాది రూపాయలు వెచ్చించి సొంత ఊరిలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు అమెరికాలో స్థిరపడ్డ ఎన్ఆర్ఐ మోహన్‌రెడ్డి. నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామం. బాల్‌రెడ్డి –రుకుంబాయ్‌ల కుమారుడైన పట్లోల మోహన్‌రెడ్డి ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు నెమ్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. ఇంటర్ నిజామాబాద్‌లో, డిగ్రీ, పీజీ, ఉస్మానియా క్యాంపస్‌లో పూర్తి చేశారు. ఎంటెక్, జేఎన్‌టీయూ కళాశాలలో పూర్తిచేయగా, సాఫ్ట్‌వేర్ రంగంలో ఆయన పీహెచ్‌డీ పట్టా సైతం పొందారు. 1991లో తొలిసారిగా అమెరికా వెళ్లిన ఆయన అంచెలంచెలుగా ఎదిగారు. ప్రస్తుతం ఆయనకు అమెరికా పౌరసత్వం కూడా ఉంది.

కన్న ఊరి కోసం..

డబ్బు సంపాదించడం మొదలు పెట్టగానే చాలా మంది తమ ఊరిని, తల్లిదండ్రులను కూడా మరిచిపోతున్న రోజులివి. దీనికి భిన్నంగా మోహన్‌రెడ్డి కన్న ఊరి కోసం ఏదో చేయాలన్న తలంపుతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించారు. నెమ్లి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రహరీకి రూ. 1.5 లక్షలు, నెమ్లి రామ మందిరం నిర్మాణానికి రూ. 1.5 లక్షలు, హనుమాన్ ఆలయ నిర్మాణానికి రూ. 2 లక్షలు, మజీద్ ప్రహరీకి రూ. 50వేలు నగదును ఆర్థిక సహాయంగా అందించారు. వీటితో పాటు ఐదేళ్ల క్రితం ప్రతి పేదవాడికి వైద్యం అందాలన్న లక్ష్యంతో గ్రామంలో ద్వారకామయి చారిటబుల్ హాస్పిటల్ ప్రారంభించారు. దీనికోసం ఆయన ప్రతి నెలా రూ. లక్ష కేటాయించారు. అయితే వైద్యుల కొరత కారణంగా ఈ ఆస్పత్రి సక్రమంగా పని చేయకపోవడంతో కొన్ని రోజులు మూసి ఉంచారు. ఇటీవల మోహన్‌రెడ్డి ఈ ఆస్పత్రిని ప్రభుత్వానికి ఇవ్వడంతో ఇక్కడ వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించారు.

సాయిబాబా మందిర నిర్మాణం

గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన మోహన్‌రెడ్డి పదేళ్లక్రితం గ్రామ శివారులో సాయిబాబా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. కొందరు దాతల సహాయంతో రూ. 3.5 కోట్లతో నిర్మించారు. ఆరు నెలలకొకసారి అమెరికా నుంచి ఈ ఆలయానికి వచ్చి దర్శించుకోవడం ఆయనకు ఎంతో సంతప్తినిస్తుందంటారు.

కలిసి కట్టుగా..



కల్వరాల్‌లో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన కల్వరాల్ యువకులు సొంత ఊరిపై ఉన్న మమకారాన్ని మాత్రం వీడలేదు. గ్రామాన్ని ప్రగతి పథంలో నడపాలని నడుం బిగించారు. చేయి చేయి కలిపారు. సంపాదించిన దానిలో కొంత భాగమైన గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం కృషి చేస్తున్నారు. కల్వరాల్ గ్రామంలో ఇంటికి ఒక్కరు లేదా అంతకంటే ఎక్కువ మంది తప్పనిసరిగా దుబాయికి వెళ్లిన వారే ఉంటారు. ఇలా గ్రామం నుంచి విదేశాలకు వెళ్లి వారు వంద మందికి పైగానే ఉంటారు. వీరంతా కలిసి దుబాయ్‌లో 'కల్వరాల్' గ్రామ సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఆ సంఘంలో దుబాయ్‌లో ఉన్న గ్రామానికి చెందిన ప్రతి ఒక్క యువకుడు ఎంతో కొంత డబ్బును సంఘంలో వేస్తున్నారు. ఆ డబ్బులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



కల్వరాల్ గ్రామ స్వరూపం

చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు

- దుబాయ్‌లోని కల్వరాల్ గ్రామ సంఘం ఆధ్వర్యంలో రూ. 25 లక్షల వ్యయంతో శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించారు.
- రూ. 5 లక్షలతో శ్రీ కృష్ణమందిరానికి ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం చేపట్టారు.
- నిరుపేద యువకులు ఉంటే వారికి పాస్‌పోర్ట్ ఇప్పించి దుబాయ్ వెళ్లడానికి రుణం ఇస్తారు.


అమ్మనాన్న ఫౌండేషన్



అంతంపల్లిలో అమ్మనాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటుతున్న దృశ్యం

భిక్కనూరు: భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లికి చెందిన కొమ్ముల తిర్మల్‌రెడ్డి, సుజాతల కుమారులు అఖిలేష్‌రెడ్డి, కౌటిల్యారెడ్డి విదేశాల్లో స్థిరపడ్డారు. అఖిలేష్‌రెడ్డి కెనడాలో, కౌటిల్యారెడ్డి అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు. అమ్మానాన్న ఫౌండేషన్ పేరిట మూడేళ్ల క్రితం తమ సొంత గ్రామమైన లక్ష్మీదేవునిపల్లిలో రూ. 2 లక్షల 50 వేలు వెచ్చించి నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. తదుపరి మరో రూ. 5 లక్షలు వెచ్చించి, అంతంపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో నీటి శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీరుస్తున్నారు. అలాగే అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల పాఠశాలలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలను, స్టేషనరీని, బెంచీలను మూడేళ్లుగా అందజేస్తున్నారు. వీరి తండ్రి తిర్మల్‌రెడ్డి రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం



మేము ఇంత ఉన్నతస్థాయిలో ఎదగడానికి మా నాన్న తిర్మల్‌రెడ్డి, అమ్మ సుజాతలే కారణం. మా చదువు కోసం వారు పడిన కష్టాన్ని మేము కళ్లారా చూశాం. అందుకే అమ్మన్నాన ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. వారి పేరిట మండలంలోని అన్ని గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రజలకు అవసరమైన నీటితో పాటు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేస్తాం.

– కొమ్ముల అఖిలేష్‌రెడ్డి, కొమ్ముల కౌటిల్యారెడ్డి

గ్రామాభివృద్ధికి యువకుల కృషి



ఇసన్నపల్లిలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ యువకులు

రామారెడ్డి(ఎల్లారెడ్డి): గల్ఫ్‌కు బతుకుదెరువు కోసం వెళ్లిన రామారెడ్డి మండలం ఇసన్నపల్లి యువకులు సొంత గ్రామాన్ని మరువలేదు. గ్రామానికి చెందిన లింగపురం నితిన్, ఎంబారి భాస్కర్, గొర్రెకాంతరావు, లింగపురం ప్రశాంత్, హరీశ్, లింగపురం శ్రీనివాస్ ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లారు. తాము సంపాదించే డబ్బులో కొంత గ్రామాభివృద్ధికి కేటాయించాలని నిర్ణయించుకున్నారు. గ్రామంలోని పాఠశాలకు రంగులు వేయించారు. అలాగే రూ. లక్షా 20 వేలు వెచ్చించి చదువుల సరస్వతిమాత విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. అలాగే విగ్రహావిష్కరణ రోజు గ్రామస్తులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతలు హాజరయ్యారు.

గల్ఫ్‌లోనే అనుకున్నాం



ఉపాధి కోసం గల్ఫ్‌లో ఉంటాను. నలుగురు మిత్రులు నాతోనే ఉంటారు. కలిసి గ్రామానికి మేలు చేసే పని చేయాలని అనుకున్నాం. రూ. లక్షా 20 వేలతో సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తాం.

– ఎంబారి భాస్కర్, ఇసన్నపల్లి


పాఠశాల అభివృద్ధికి..



పాఠశాల సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయించాం. రంగులు కూడా వేయించారు. భవిష్యత్తులో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దటానికి మరింత కృషి చేస్తాం.

–సిద్దం శివ, ఇసన్నపల్లి

సేవ చేయడం మా బాధ్యత



ఇదే పాఠశాలలో చదువుకున్నాం. మా పాఠశాలను అభివృద్ధి చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం. సరస్వతి విగ్రహ ఏర్పాటు, రంగులు వేయించడమే కాదు. మరింత సహాయం చేస్తాం.

–లింగపురం శ్రీనివాస్, ఇసన్నపల్లి